# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 06 జూలై 2023


## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెదేపా రావాలి

**లక్కిరెడ్డిపల్లె, జులై 5, ప్రభాతవార్త:**



రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే మళ్లీ నారా చంద్రబాబునాయుడు సీఎం కావాలని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లెలో ఇదేమి కర్మ కార్యక్రమం 9వ వార్డులో చేపట్టి ఇంటింటికి వెళ్లి వారితో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పరిపాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి భూ కబ్జాలు, ఇసుక అక్రమ రవాణాలు, తదితర వాటితో దోచుకుంటున్నారని తెలిపారు. పథకాలు ప్రవేశపెట్టి వాలంటరీ ద్వారా వైసీపీ కార్యకర్తలు, నాయకులు దండుకున్నారని మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్నీ అక్రమాలే చోటు చేసుకుంటాయని 2024 ఎన్నికల్లో తెదేపాను గెలిపించి చంద్రబాబునాయుడును సీఎం చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, అజంతుల్లా, డా.షఫీనాయక్, అహ్మద్ అలీ, జగన్‌మోహన్‌రెడ్డి, జయరామిరెడ్డి, గంగయ్య, అజంతుల్లా, మౌలాల, నాగరాజు, చంద్రశేఖర్, శ్రీను, దిలీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రుని హుండీ ఆదాయం రూ.23,60,540లు

**రాయచోటి టౌన్, జులై 05ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణం శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో పర్మినెంట్ హుండీలు పకామణి కార్యక్రమం 27-03-2023వ తేదీ నుండి 05-07-2023 వరకు అనగా 100 రోజులకు గాను బుధవారం లెక్కించగా రూ.22,59,240లు, అన్నదానం హుండీలో రూ.101300లు మొత్తం రూ.23,60,540 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డి, ఛైర్మెన్ విజయమ్మలు తెలిపారు. బంగారు 82 గ్రాములు, వెండి 2 కేజీల 900 గ్రాములు వచ్చింది. ఈ హుండి కౌంటింగ్ కార్యక్రమం దేవాదాయ తనిఖీ అధికారి ఎస్. జనార్ధన్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కౌంటింగ్ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఈవో డి.వి. రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖలో... నిఘా నిద్ర ..!

### మొక్కుబడి తంతుగా ఎరువుల దుకాణాల తనిఖీ...!! - ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఎరువుల షాపుల డీలర్లు...!!!

**రాయచోటి, జూలై 5 ప్రభాతవార్త :**

జిల్లాలో వ్యవసాయ శాఖ నిఘా నిద్రపోతుంది ఎరువుల దుకాణాలను తనిఖీల ఊసే ఎత్తకపోవడంతో ఎరువుల దుకాణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు కొందరు వ్యవసాయ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ షాపుల తనిఖీలను మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. ఇక వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న పరిణామాలను రైతన్నలకు చెప్పడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. సమావేశాలకు వెళ్ళామా వచ్చామా అనే రీతిలో కొందరు వ్యవసాయ అధికారులు ఉండడం గమనార్హం. వ్యవసాయ శాఖ కార్యాలయాలు చాలావరకు అక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి. రైతులకు సహకారం సలహాలు ఇస్తూ ఎరువుల అమ్మకాలపై నిగా పెట్టాల్సిన వ్యవసాయ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి అవేమి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పట్టణాల్లో ఎరువుల దుకాణాల్లో నకిలీ విత్తనాలతో పాటు ఎరువులు విక్రయిస్తున్న అధికారులు ఆ దిశగా దృష్టి సారించిన దాఖలాలు లేవు ఫలితంగా డీలర్లు ఎరువులు విక్రయాల్లో నిబంధనలు పాటించడం లేదు ఎరువుల విక్రయాల్లో ప్రైవేట్ డీలర్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు వెలుగు చూస్తుంది ఖరీఫ్ సీజన్లో కొంతమంది డీలర్లు చెప్పిన ధరలకు రైతులు ఎరువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది విత్తనాలు ఎరువులు పై వ్యవసాయ శాఖ అధికారుల నియంత్రణ పూర్తిగా కొరబడింది ఫలితంగా అధికారులు సిబ్బందికి కాసులు పండిస్తోంది సంబంధిత వ్యవహారాల్లో జిల్లా కార్యాలయంలో కొందరి ఆదేశాలతో తూతూ మంత్రంగా ఎరువులు షాపులను తనిఖీ చేయడం మినహా నిఘా పెట్టడం లేదు ప్రైవేటు డీలర్లతో కొంతమంది వ్యవసాయ అధికారులు లాలూచీపడి ఆ దిశగా దృష్టి పెట్టకుండా అక్రమాలకు అండగా నిలుస్తున్నట్టు తెలుస్తుంది అధికారులతో డీల్ కుదుర్చుకుంటున్న ప్రైవేటు డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. విత్తనాలు ఎరువులు అక్రమ నిలవలను నిరోధించేందుకు తనిఖీలు నిర్వహించాలని రాష్ట ప్రభుత్వం ఆదేశిస్తున్న అధికారులు మాత్రం నామమాత్రంగా దాడులు చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. అన్నదాతలకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగుమందులు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టం చేస్తున్న ఆయన ఆశయానికి వ్యవసాయ శాఖ అధికారులు అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. నకిలీ నిషేధిత పురుగుమందులు విత్తనాలు విచ్చలవిడిగా విక్రయిస్తూ అన్నదాతల నుంచి లక్షల రూపాయలు దండుకుంటున్నారు వ్యవసాయశాఖ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో ఆంతరం ఏమిటన్నది అర్థం కాకుండా ఉంది. చట్టంలోని లోసుగులను తమకు అనుకూలంగా మార్చుకొని కొందరు అక్రమార్కులు నకిలీలు అంటగట్టి రైతులను నిలువునా ముంచిన సంఘటనలు కోకొల్లలుగా జరిగాయి వాస్తవానికి డీలర్లు ఏమి మందులు ఇస్తున్నారు అన్న విషయం రైతులకు తెలియదు రైతుల్లో చాలామంది నిరక్షరాస్యులు ఉండడంతో మందుల కంపెనీల పై అవగాహన ఉండదు మొదటి నుంచి కూడా డీలర్ల పై ఉన్న నమ్మకంతోనే రైతులు ఎరువులు కొనుగోలు చేస్తుంటారు అటు వంటి రైతులు తీవ్రంగా నష్టపోతున్న సంఘటన కూడా చూసాం.



ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్ వచ్చిందంటే చాలు నకిలీ విత్తనాలు మార్కెట్లోకి వస్తున్నాయి. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న స్థానికంగా ఉండే వ్యవసాయ అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదు నకిలీలతో అన్నదాత బేజారవుతు న్నాడు పలు కంపెనీలకు చెందిన డీలర్లు విత్తనాలను గ్రామాల్లో విక్రయిస్తుంటారు అలాంటి వారిని నమ్మవద్దని రైతులను చైతన్య పరచడంలో అధికారులు విఫలమవుతున్నారు.

**రసీదు తప్పని సరి**

రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలి నష్టం వాటిల్లినప్పుడు రసీదు ఉంటేనే ప్రభుత్వం తరఫున సాయం అందే వీలుంటుంది సంబంధిత కంపెనీ పై కేసు నమోదు చేసే అవకాశం ఉంది జిల్లాలో నకిలీ విత్తనాలతో అక్కడక్కడ నష్టపోతున్న అన్నదాతల నుంచి ఫిర్యాదులు అందుతున్న విచారణ దశకు వచ్చేసరికి కేసు నీరు కారుతుంది ఇందుకు ప్రధాన కారణంగా కొనుగోలుదారుల వద్ద ఎలాంటి రసీదు లేకపోవడమే గ్రామాలకు వచ్చి విత్తనాలు విక్రయించేవారు ఎలాంటి రసీదులు ఇవ్వకుండా రైతులకు అంట కడుతున్నారు. అవగాహన లేని కారణంగా రైతులకు నష్టం వాటిల్లుతుంది విత్తనాల పాకెట్లపై ఎక్కడ తయారు చేశారు ఎక్కడ ప్యాకింగ్ చేశారు. ఎవరు మార్కెట్ చేస్తున్నారనే సమాచారంతోపాటు అందులో మొలక శాతం జెన్యూ స్వచ్ఛత తదితర విషయాలను ముద్రించాలి అయితే విత్తన కంపెనీలు కొన్ని ఈ నిబంధనలు పాటించకుండా పుట్టగొడుగుల్లా మార్కెట్లోకి వస్తున్నాయి.

**అక్కరకు రాని సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్లు**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో ప్రజలకు అన్ని రకాల సేవలు కల్పించాలని ఉద్దేశంతో సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చి అందులో అన్ని రకాల శాఖలను నియమించింది అందులో వ్యవసాయ శాఖ అసిస్టెంట్లను నియమించింది. చాలామంది అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులకు సూచనలు సలహాలు ఇచ్చిన దాఖలాలు కనిపించడం లేదు. సచివాలయానికి రావడం హాజరు వేసుకొని తిరిగి వెళ్లడం జరుగుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు.

## సచివాలయ వ్యవస్థతో లబ్దిదారుల చెంతకే సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

**రాజంపేట అర్బన్, జులై 5 ప్రభాతవార్త**



ఎంజిపురం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో సంక్షేమ పథకాలు ప్రజల చెంతకే చేరుతున్నాయని, ఇది ఎంతో విప్లవాత్మకమైన సంస్కరణ అని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజంపేట మున్సిపాలిటి పరిధిలోని బాలికల హైస్కూల్, పోలి, ఎంజి పురం గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. సర్టిఫికెట్లు అడిగిన వెంటనే ఇవ్వగలుగుతున్నామంటే అది సచివాలయ వ్యవస్థతోనే సాధ్యమైందన్నారు. గతంలో సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. ఈనెల 1 నుంచి ప్రారంభమైన జగనన్న కార్యక్రమంలో వేలాది సర్టిఫికెట్లను ప్రజలకు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో జగన్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వై.జనార్ధన్‌రెడ్డి, తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి, వైకాపా నేతలు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, ఆకేపాటి మురళి, చొప్పా ఎల్లారెడ్డి, విశ్వనాథ్‌రాజు, పోలి మురళి తదితరులు పాల్గొన్నారు.

**ప్రెస్‌క్లబ్ నిర్మాణం పనులు వెంటనే పూర్తిచేయాలి**

రాజంపేట పట్టణం నూనెవారిపల్లె రోడ్డులో అసంపూర్తిగా ఉన్న ప్రెస్‌క్లబ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆదేశించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్‌ల దృష్టికి పాత్రికేయులు ప్రెస్‌క్లబ్ పనుల గురించి వివరించారు. గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేపట్టేలా ఆదేశించాలని కమిషనర్‌కు సూచించారు. ఇంకా ఏమేమి పనులు చేపట్టాలో ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. జర్నలిస్టులకు త్వరలో ఇంటిస్థలంతో పాటు పక్కా ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## హౌసింగ్ ఇళ్ళ నిర్మాణంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

### జాయింట్ కలెక్టర్ అహ్మద్ ఖాన్

**రాయచోటి, జులై 5, ప్రభాతవార్త**



హౌసింగ్ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఇళ్ళ నిర్మాణాలలో అన్నమయ్య జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ హౌసింగ్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ... జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలలో అన్నమయ్య జిల్లా ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉందన్నారు. రాబోయే రోజులలో హౌసింగ్ అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేసి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు పథకం ద్వారా మరియు 3 లక్షల నుండి 18 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి, ప్రభుత్వ ఉద్యోగులకు ఎంఐజి లేఅవుట్ల ద్వారా ప్రజల సొంతింటి కలను నిజం చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా రాష్ట్రంలో గూడు లేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించే బాధ్యత నిర్వహిస్తున్న గృహ నిర్మాణ సంస్థ సిబ్బంది చేసుకున్న అదృష్టమన్నారు. ఈ కార్యక్రమానికి ముందు హౌసింగ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలు, మెమో%శీ%టోలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజు, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ మనోహరాజు, జిల్లాలోని హౌసింగ్ ఈఈలు, డిఈలు, ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిశువులకు టీకాలు శ్రీరామరక్ష

### డాక్టర్ రమేష్‌రెడ్డి



రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ రమేష్‌రెడ్డి

**పీలేరు, జూలై 05 ప్రభాతవార్తః**

వ్యాధుల నుంచి శిశువులను రక్షించే వ్యాధి నిరోధక టీకాల విస్తత ప్రయోజనాల గూర్చి శిశువు తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ రమేష్‌రెడ్డి సిబ్బందికి అవగాహన కల్పించారు. బుధవారం పట్టణంలోని కావలిపల్లె సచివాలయంలో నిర్వహిస్తున్న జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార యక్రమాన్ని డాక్టర్ తనికీచేసి శిశువులకు సోకే ప్రమాదకర వ్యాధుల్ని ముందుగానే అణిచివేసేందుకు నిర్వహించే జాతీయ వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమం మెరుగైన లక్ష్యాలు సాధించాలంటే తరచూ గహ దర్శనాలు చేస్తూ త్వరితగతిన జనన నమోదుచేసి ప్రభుత్వ ఉచిత ఆరోగ్యసేవల్లో ఒకటైన వ్యాధి నిరోధక టీకాలు ప్రతి బిడ్డ సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని తల్లి-బిడ్డ సమాచారం నింపి ఎంసీపీ కార్డు తక్షణం జారీచేయాలన్నారు. టీకాల కోసం శిబిరానికి రాని బిడ్డను రప్పించే విధంగా ప్రయత్నించాలని టీకా అవకాశం కోల్పోయిన బిడ్డను గూర్చి పర్యవేక్షణలో విచారించి టీకాలు వేయాలని పలితంగా ముందు తరాలకు వ్యాధుల రహిత బలమైన శిశువును సమాజానికి అందించినవారవుతామన్నారు. అవగాహన కోసం పోస్టర్లు , బ్యానర్లు వంటి ప్రచార మాద్యమాలను ఉపయోగించాలని డాక్టర్, ఏఎన్ఎం, ఆశకార్యకర్తలకు సూచించారు. రికార్డులు తనిఖీచేసి సూచనలు సలహాలను ఇచ్చారు. ఈకార్యక్రమంలో కొండయ్య, లక్ష్మీ, వెంకటరత్నం, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో 100 శాతం ప్రజలకు ఉచిత సేవలు

### కలెక్టర్ విజయరామరాజు



**రాజుపాళెం, జులై 5, ప్రభాతవార్త:**

ప్రజలకు అవసరమైన 11 రకాల సేవా ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందించుటకు ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమం జగనన్న సురక్ష కార్యక్రమం అని, సచివాలయం పరిధిలో వాలంటీర్ ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ఏ సేవలు అవసరమో తెలుసుకొని దరఖాస్తు తీసుకొని 100శాతం ఫలితం పొందవచ్చని కలెక్టర్ విజయరామారావు తెలిపారు. మండల పరిధిలోని చిన్న శెట్టిపల్లె గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం నకు జిల్లా కలెక్టర్ హాజరైనారు. ఈసందర్భంగా అయన మాట్లాతూ ప్రజలకు అవసరమైన ధ్రువీకరణపత్రాలు కొన్ని అనివార్య కారణాలతో అందరికి న్యాయం జరిగుండకపోవచ్చు ఇప్పుడు అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు. సచివాలయ అధికారులు, వాలంటీర్ పనితీరు ఎలాగుందని ప్రజలను అడిగారు. గ్రామస్తులు త్రాగునీరు సమస్య, పారిశుధ్యం, రేషన్ బియ్యం పంపిణీ సమస్యలు పంట పొలాల రహదారి విషయం పరిస్కారం చూపాలి కలెక్టర్ దృష్టికి తెచ్చి సమస్యలను వివరించారు. స్పందించిన అయన సంబంధించిన అధికారులతో మాట్లాడారు. గ్రామసమస్యలు వెంటనే పరిష్కారం చెయ్యాలని సంబంధిత అధికార్లకు తెలిపారు. ఉపాధిహామీ పనులు ఎలా జరుగుతున్నాయని, ఉపాధి పనులు ఎంత బాగా జరుగుతే అంత నిధులు వస్తాయని, దాంతో అభివృద్ధి చేయవచ్చని తెలుపుతూ ఎపివో గంగయ్యను ఎన్ని పనిదినాలు చేయించారని అడిగారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, ఎమ్మార్వో ఇందిరరాణి, ఎంపిడివో సయ్యద్ హుస్నీషా, డిప్యూటీ తహసీల్దార్ సాయి నాథరెడ్డి, వైకాపా నాయకులు శివశంకరరెడ్డి, ఎంపిటిసి సభ్యులు శివ నాగిరెడ్డి, మరియు మండల, గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సంపదను దోచుకుంటున్న వైసిపి

### శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు

**ప్రొద్దుటూరు జులై 5, ప్రభాతవార్త**





అధికారాన్ని అడ్డుపెట్టుకొని ముఖ్యమంత్రి మొదలుకొని మంత్రులు ఎమ్మెల్యేలు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని శాసనమండలి ప్రతిపక్ష నాయకులు యనమల రామకృష్ణుడు ఆరోపించారు. బుధవారం స్థానిక వీఎస్ఆర్ కళ్యాణమండపంలో టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్, మొబైల్ క్యాంటీన్ ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ఐదు రూపాయలకే భోజనం వసతి అందించిందని పేర్కొన్నారు. మానవత్వపు విలువలు గల పార్టీ టిడిపి అన్నారు కానీ వైయస్ జగన్ అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను తొలగించి వాటి స్థానంలో మ ద్యం షాపులను ఏర్పాటు చేశారన్నారు. తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికా రాన్ని అడ్డుపెట్టుకొని లక్షల కోట్లు దోచేసిన వ్యక్తి జగన్ అన్నారు. ప్రస్తుతం సీఎం అయిన జగన్ మూడు లక్షల 50 వేల దోచుకున్న ఆర్థిక నేరగాడు జగన్ అన్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడమే తప్ప అభివృద్ధి ఏ కోశానా జరగలేదన్నారు జైలు శిక్ష అనుభవించిన జగన్ ప్రతిపక్ష నాయకులపై కక్షకట్టి వారిని జైలుకు పంపించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. సిపిఐ జగన్ కేసులను రీ కాల్ చేస్తున్నారని జగన్‌కు జైలు జీవితం తప్పదని జోష్యం చెప్పారు. మాజీ మంత్రి జేసి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదలను దృష్టిలో పెట్టుకొని నాడు ముఖ్య మంత్రిగా ఉన్న ఎన్టీ రామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారని చంద్రబాబు అన్న క్యాంటీన్ ల ద్వారా ఐదు రూపాయలకే భోజనం అందించారన్నారు. సీఎం సురేష్ నాయుడు పేద ప్రజల కోసం స్వయంగా అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి ఉచితంగా భోజనం అభినందనీయమన్నారు. టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు స్ఫూర్తిగా పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి ఉచిత భోజన వసతి కల్పిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు అన్ని విధాలుగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి టిడిపి అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ టిడిపి పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో పలు సంక్షేమ ఫలాలు

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

**కడప, జూలై 5 ప్రభాతవార్త :**





దేశంలో ఎక్కడా లేనివిధంగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ.. వంద శాతం సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందాలనే ప్రధాన ఉద్దేశ్యంతో "జగనన్న సురక్ష" అనే కార్యక్రమాన్ని అమలు చేస్తోందని.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. బుధవారం కడప నగరంలోని 30, 43, 5వ డివిజన్లలోని సచివాలయాల్లో.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా.. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి "జగనన్న సురక్ష" శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వీస్ రిక్వెస్ట్ స్పాట్ రిజిస్ట్రేషన్, దరఖాస్తుల పరిశీలన కౌంటర్లను ఆయన పరిశీలించి.. శిబిరానికి హాజరైన స్థానిక ప్రజలలను పలకరించి.. ప్రభుత్వ సేవల గురించి అడిగారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అర్హత ఉన్న ఏ ఒక్కరి నోటా కూడా.. ప్రభుత్వ పథకాల ఫలాలు అందలేదనే మాట రాకూడదని అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి.. ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. గత వారం రోజులుగా జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో వాలంటీర్లు ఇంటింటి సర్వే చేసి.. అవసరమైన సేవలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారన్నారు. వాటిని సచివాలయాల వారీగా "జగనన్న సురక్ష" శిబిరాల్లో పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇందుకోసం తహసీల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయన్నారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన.. ఇలా వివిధ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. నగర మేయర్ కె. సురేష్ బాబు మాట్లాడుతూ ఈ విధంగా దేశంలో ఏక్కడా లేనివిధంగా "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా ప్రజల ఇంటి వద్దకే వచ్చి సంక్షేమ పథకాలను అందించే ఘనత ఈ ప్రభుత్వానిదే నని అన్నారు. ప్రజలు విరివిగా భాగస్వాములై సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సీడీఎస్ పిడి శ్రీలక్ష్మి, ఎన్నికల విభాగం అధికారి శివా రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఇబ్రహీం మియా, నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జమాల్ బాషా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపాక బ్రహ్మోత్సవాల్లో వైభవంగా రథోత్సవం

**రాజంపేట అర్బన్, జులై 5 ప్రభాతవార్త**





తాళ్లపాకలో సిద్ధేశ్వర, చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం, భరతనాట్యం చేస్తున్న కాశిరాజు దీపిక

పదకవితా పితామహుడు అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాకలో శ్రీ చెన్నకేశవస్వామి, సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవం కన్నులపండువగా జరిగింది. రథోత్సవంలో తాళ్లపాక, సిద్ధులపల్లె, హేమాద్రివారిపల్లె తదితర గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా రథోత్సవంలో పాల్గొన్నారు. అంతకుముందు సిద్ధేశ్వరస్వామి, చెన్నకేశవస్వామి దేవేరులను రథంపైకి గోవిందనామస్మరణ మధ్య తీసుకువచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం రథోత్సవం కన్నులపండువగా సాగింది. గోవిందనామస్మరణతో రథోత్సవం రథయాత్ర పులకించింది. మాడవీధుల్లో రథోత్సవం భక్తుల భజనలు, కోలాటాలు, నృత్య ప్రదర్శనలతో అలరించింది. సాయంత్రం అన్నమయ్య ధ్యానమందిర ప్రాంగణంలో తెనాలి విజ్ఞాన్ యూనివర్శిటీకి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని కాశిరాజు దీపిక భరతనాట్యం భక్తులను అలరించింది. మన్నూరు సురేష్‌రెడ్డి ఆర్థిక సహకారంతో ఈ నృత్యప్రదర్శనను ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజి, గురుస్వామియాదవ్, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ నాగసుబ్బారెడ్డి, గ్రామ సర పంచ్ గౌరిశంకర్, హిందూధర్మ ప్రచారపరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ గోపిబాబు, ధర్మాచార్యులు గంగనపల్లె వెంకటరమణ, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వార్త



## జిల్లా స్థాయిలో అర్చకుల సమావేశం

రామ సముద్రం జులై 5, ప్రభాతవార్త

రామసముద్రం మండలంలో అర్చకులు జిల్లా స్థాయి సమావేశానికి హాజరయ్యారు. అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు అర్చక సమావేశం ఏర్పాటు చేయగా సుమారు 70 మంది అర్చకులు జిల్లా వ్యాప్తంగా హాజరు అయ్యారు. జిల్లా ఎండోమెంట్ అధికారి శ్రీ విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎండో మెంట్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్స్,జిల్లా ఎండోమెంట్ కార్యాలయపు అధికారులు హాజరు. కాగా జిల్లా వ్యాప్తంగా అర్చకులు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.లిఖిత పూర్వకంగా తమ విజ్ఞాపనలు అందచేశారు.అధికారులు అందరూ శ్రద్ధగా ఆలకించి సమస్యల పరిష్కారం తప్పకుండా చెయ్య గలమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చక సమాఖ్య ప్రతి నిధులు చెన్నకేశవ స్వామి మనోహర్,పద్మనాభ స్వామి నల్లగట్ల సింగరయ్య మున్నగు వారు హాజరు అయ్యారు.ఏపీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ సింగారయ్య మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి అర్చకుల సంక్షేమానికి అత్యంత అరుదైన నిర్ణయాలు తీసుకుని చరిత్ర లో ఎప్పటికీ అర్చక కుటుంబాలలో చిరస్థాయిగా నిలిచిపోయే రీతిలో ముందు ముందుకు మరెన్నో నిర్ణయాలు తీసుకుని ప్రజా రంజకమైన పాలన అందిస్తున్నారు. ముఖ్యంగా ఎవరైనా దేవాలయ ఇనామ్ భూములు అక్రమిస్తే అలాంటి వారి పట్ల కటినంగా తీసుకు వచ్చిన ఆర్డినెన్సు ఇందుకు నిదర్శనం. ఆక్రమణ దారులకు పై కేసులు నమోదు చేయాలని ఆర్డినెన్సు తీసుకొచ్చి తగ్గేది లేదని నిరూపించారు.ఈ కార్యక్రమంలో రామసముద్రం మండల అర్చకులు పాల్గొన్నారు. అర్చకులు, మంజునాథ్ స్వామి, మెంబర్ లోకనాతం స్వామి,శివకుమార్ సోమశేఖర్, శంకరప్ప అర్చకులు పాల్గొన్నారు.

## యనమలను మర్యాద పూర్వకంగా కలిసిన నల్లబోతుల

ప్రొద్దుటూరు జులై 5,ప్రభాతవార్త



రాష్ట్ర శాసనమండలి ప్రతి పక్ష నేత మాజీ మంత్రి యనమల రామ కృష్ణుడిని రాష్ట్ర తెలుగు యువత అధి కార ప్రతినిధి నల్లబోతుల నాగ రాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర టిడిపి నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభించేందుకు యనమల ప్రొద్దుటూరు చేరుకున్న సంగతి తెలిసిందే ఈ సందర్భంగా నల్లబోతుల నాగరాజు ఆయనను కలిసి అన్న క్యాంటీన్ ప్రారంభించిన అందులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాలల బంద్ విజయవంతం

మదనపల్లెక్రైం, జులై 5 ప్రభాతవార్త :



పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపి రాష్ట్ర శాఖ బంద్ పిలుపు మేరకు మదనపల్లెలో బుధవారం బంద్ విజయ వంతమైంది. ఈ సందర్భంగా ఏబి వీపి రాష్ట్ర వర్కింగ్ కమిటి మెంబర్ సాయిహితేస్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఖాళీ గా ఉన్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర ఫోస్టులను డిఎస్‌సిచే భర్తీ చేయాలని కోరారు. అనుమతులు లేని పాఠశాలలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వసతి గృహాలకు వార్డెన్లు నియమించి, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు విడుదల చేయాలన్నారు. నాడునేడు పనుల్లో జరుగుతున్న పనుల్లో అవి నీతిని అరికట్టాలన్నారు. కార్యక్రమంలో బాగ్ కన్వీనర్ గౌతంరెడ్డి, ఉపాధ్యక్షులు రెడ్డిప్రసాద్, దినేష్, రాజేష్, శ్రీశాంత్, భాను, చక్రపాణి, మంజునాథ్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాలు రాత్రి 10.30గంటపైన తెరవరాదు

డిఎస్పి కేశప్ప

మదనపల్లెక్రైం, జులై 5 ప్రభాతవార్త :



మదనపల్లెలోని దుకాణదారులు రాత్రి 10.30గంటలపైన తెరిచి ఉంచరాదని అలా తెరిచి ఉంచితే కేసులు నమోదు చేస్తామని డిఎస్పి కేశప్ప తెలిపారు. బుధవారం డిఎస్పి తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ పట్టణ సముదాయా ల్లోని హోటళ్ళు, దుకాణాలు, టీ అంగళ్ళు, కిరాణషాపుల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ అర్ధరాత్రి సమయాల్లో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. తాగి విచక్షణ కోలోపయి గొడవలు చేస్తున్న వారిపై కేసులు పెడుతామని తెలిపారు. కావున ప్రతి దుకాణదారుడు రాత్రి 10.30గంటలపై తెరవరాదని సూచించారు. అలా తెరిచి ఉంచినవారిపై కేసులు తప్పకుండా పెడుతామన్నారు. ఈ సమావేశంలో సిఐ మహబూబ్‌బాషా, ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

## రికార్డుల్లేని వాహనాలు స్వాధీనం

సిఐ మురళీక్రిష్ణ

మదనపల్లెక్రైం, జులై 5 ప్రభాతవార్త :

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విడిచి వెళ్ళిపోయిన ఎలాంటి ఆధారలు లేని ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొన్నట్లు సిఐ మురళీక్రిష్ణ తెలిపారు. ఇటీవల కాలంలో ఎవరో విడిచి వెళ్ళిపోయిన ద్విచక్రవాహనాలను పరిశీలించి వాటికి ఎటువంటి ఆధారలు లేనందున సీజ్ చేసి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఉంచడం జరిగిందన్నారు. ఎవరి వద్ద అయిన రికార్డు ఉంటే పోలీస్‌స్టేషన్‌లో చూపించిన వాటిని పరిశీలించి వాహనాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉంటే సదరు వాహనదారునికి అప్పగించడం జరుగుతుందన్నారు. లెనిచో కోర్టు ఉత్వర్వుల మేరకు బహిరంగ వేలం వేయబడుతుందని సిఐ తెలిపారు.

## పాల్స్‌తో విశ్వం అవగాహన ఒప్పందం

కురబలకోట, జులై 5 ప్రభాతవార్త :

అంగళ్ళు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలతో పాల్స్ సంస్థ వారు బుధవారం అవగాహన ఒప్పందం చేసుకొన్నారు. చెన్నైకు చెందిన పాల్స్ సంస్థ ఐఐటి పూర్వ విద్యార్థులచే స్థాపించబడిన వీరు దేవంలో అధ్యాపకుల, విద్యార్థుల నైపుణ్యం పెరుగుదలకు కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్త ఉంటారు. ఇలా పాల్స్‌సంస్థ దేశంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. పాల్స్‌తో అవగాహన ఒప్పందం చేసుకోవడం వల్ల విద్యార్థులు, అధ్యాపకులు మేలు జరుగుతుందని కళాశాల ఛైర్మెన్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ అవగాహన ఒప్పదం జరగడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ రమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్స్ ఛైర్మెన్ డాక్టర్ మోహన్, మాజీ ఛైర్మెన్ నారాయణ, పాల్స్ బృందం, కళాశాల ఛైర్మెన్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రమణారెడ్డి, కళాశాల డైరెక్టర్ బిడి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు మేనేజరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

సీపీఎం నియోకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్

కేవి.పల్లె, జూలై 05 ప్రభాతవార్తః

ప్రభుత్వ సంక్షేమ పథకాలైన అమ్మ ఒడి , వైఎస్సార్ రైతు భరోసా పంట నష్టసాయం, వైఎస్సార్ ఆసరా, చేయూత తోడు, తదితర పథకాల కింద లబ్ది పొందుతున్న పేద కుటుంబాలకు సంబంధించిన వారి బంధువులు వ్యక్తిగత రుణాలు బ్యాంకులో ఉన్నందున లబ్దిదారులు అకౌంటు బ్లాక్ చేసి వారు కట్టేంత వరకు మీకు మీ డబ్బులు ఇవ్వమని ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితి గ్యారం పల్లె సప్తగిరి గ్రామీణ బ్యాంకులో ఉందన్నారు. పిల్లల చదువులకు పంటల సాగుకు తోడు సాయం చేస్తుంటే బ్యాంకర్లు మాత్రం వారిని పట్టి పీడిస్తున్నా పరిస్త్తి దారుణమన్నారు. చిన్న మొత్తం రుణాలు పొందిన వారు బ్యాంకు డబ్బులు కట్టలేక మేనేజరు సిబ్బంది వేధింపులు భరించలేక ఆత్మ అభిమానంతో ఆత్మహత్య చేసుకున్న పరిస్తితి ఈరోజు ఉన్నదన్నారు. ఈ బ్యాంకు మేనేజరు సిబ్బంది వల్ల లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్న సందర్భంగా ఈనెల 10వ తేదీ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు సీపీఎం కార్యదర్శి టీఎల్ వెంకటేష్ తెలిపారు.

## పాఠశాలల బంద్ విజయవంతం

రామసముద్రం, జులై 5 ప్రభాతవార్త :



పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపి రాష్ట్ర శాఖ బంద్ పిలుపు మేరకు రామసముద్రంలో బుధవారం బంద్ విజయవంతమైంది. ఈ సందర్భం గా ఏబీవీపి రాష్ట్ర వర్కింగ్ కమిటి మెంబర్ సాయిహితేస్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఖాళీ గా ఉన్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర ఫోస్టులను డిఎస్‌సిచే భర్తీ చేయాలని కోరారు. అనుమతులు లేని పాఠశాలలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వసతి గృహాలకు వార్డెన్లు నియమించి, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీ లు విడుదల చేయాలన్నారు. నాడునేడు పనుల్లో జరుగుతున్న పనుల్లో అవినీతిని అరికట్టాలన్నారు. కార్యక్రమంలో సందీప్, రాజేష్, నాగేష్, చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు తులాల బంగారు పోగొట్టుకున్న మహిళకు అప్పగింత

పీలేరు, జూలై 05 ప్రభాతవార్తః



స్థానిక పట్టణంలో మూడు రోజుల క్రితం ఆటోలో నుంచి పడిపోయిన బ్యాగును పీలేరు ఎస్వీ మెడికల్ షాపు రమేష్ తన వద్ద ఉంచుకుని ఎవరు రాకపోయేసరికి బుధవారం పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. ఆబ్యాగులో రెండు తులాల బంగారు వస్తువులును పోగొట్టుకున్న మహిళ శ్రీహరితకు మెడికల్ షాపు ఓనర్ రమేష్ సమక్షంలో సీఐ మోహన్‌రెడ్డి అప్పగించారు. శ్రీహరిత మెడికల్ షాపు యజమానికి పోలీసు సిబ్బందికి కతజ్ఞతలు తెలిపారు.

## విద్యాభివద్ధికి వందశాతం కషి చేస్తా

వాల్మీకిపురం, జూలై 05 ప్రభాతవార్తః



మండలంలో విద్యాభివద్ధికి వందశాత కషిచేస్తానని ఎంఈఓ-1గా బాధ్యతలు చేపట్టిన వెంకటరత్నం అన్నారు. బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటరత్నంను మండల యూటీఎఫ్ నాయకులు బాలాజీ, నాగరాజు కలిసి శాలువ కప్పి పుష్పగుచ్ఛంతో ఘనస్వాగతం పలికారు. ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయ బందం కలిసికట్టుగా పనిచేస్తూ రాబోవు రోజుల్లో జిల్లా లోనే ప్రథమ స్థానంలో ఫలితాలు సాధించేందుకు కషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు వెంకటనారాయణ, హరి, అనిల్‌కుమార్‌రెడ్డి, బసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 138 మందికి కంటి వైద్య పరీక్షలు

వాల్మీకిపురం, జూలై 05 ప్రభాతవార్తః



స్తానిక పంచాయతీ కార్యాలయంలో శ్రీషిరిడిసాయి చారిటబుల్ ట్రస్టు తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 48 మంది వద్దులకు ఉచితశస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు వైద్యులు వినయ్, ఆకాష్ల తెలిపారు. వైద్యశిబిరంలో దాదాపు 138 మంది కంటి సమస్యలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, కంటి అద్దాలును ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో షిరిడిసాయి చారిటబుల్ ట్రస్టు సభ్యులు చింతల ఆనందరెడ్డి, కేశవరెడ్డి , నీళ్ల బాస్కర్, తిరుపతి అరవింద్ ఆసుపత్రి వైద్య సిబ్బంది, వద్దులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కాలనీలో తాగునీటి బోరు ప్రారంభం

సర్పంచి జయలక్ష్మీదేవి

పీలేరు, జూలై 05 ప్రభాతవార్తః



బోదుమల్లువారిపల్లె పంచాయతీ జర్నలిస్టు కాలనీలో సర్పంచి తాగునీటి బోరును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలను వెలికితీసే జర్నలిస్టులు నివాసం ఉన్న జర్నలిస్టులు కాలనీలో తాగునీటి సౌకర్యం కల్పించడం సంతోషకరం అన్నారు. ఈ కాలనీలో పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివద్ధి పనులు వీధి దీపాలు, సీసీ అంచెలం చెలుగా ఏర్పాటు చేస్తామన్నారు. తాగునీటిని వదా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఇక్కడ నివసించే ప్రజలకు సూచించాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు జ్ఞానశేఖర్‌రెడ్డి (సర్పంచి కుమారుడు), ఏఎంసీ డైరెక్టర్ కాలనీ చిన్న, విద్యార్థి సంఘ నాయకులు చక్రధర్, ద్వారకనాథరెడ్డి, కుసుమరెడ్డి జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారమే జగనన్న సురక్ష

వాల్మీకిపురం, జూలై 05 ప్రభాతవార్తః




ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని సర్పంచి గంగులమ్మ అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతూ ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా సర్టిఫికేట్లు ఉప సర్పంచి కేశవరెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్ల భాస్కర్‌తో కలిసి సర్పంచి ప్రజలకు పంపిణీ చేశారు. సురక్ష పథకం ద్వారా దాదాపు పదికి పైగా సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని ఈ ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ షబ్బీర అహ్మద్, తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్, వివిధ శాఖల ప్రభుత్వా ధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు సాగుకు ఆర్థిక సాయం చేయాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల

రాయచోటి, జులై 05ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా పరిధిలో రైతు సాగుచేసే ప్రతి ఎకరాకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కరపత్రం విడుదల చేశారు. రైతులకు గిట్టు బాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పిఎల్. నరసింహులు, జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డిలు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కల్లిబొల్లి మాటలు హామీలు చెప్తూ ఓట్లు దండుకుంటూ అధికారం వచ్చిన తర్వాత రైతుల పట్ల నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు. త్వరలో గ్రామ స్థాయి నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయ కులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సాయం సంధ్యవేళ ఇంద్రధనస్సు కనువిందు

రామసముద్రం, జులై 5ప్రభాతవార్త :

సాయం సంధ్యవేళ ఇంద్రదనస్సు దర్శనమిచ్చి రామసముద్రం పట్టణ ప్రజలను కనువిందు చేసింది. బుధవారం సాయంత్రం తేలికపాటి వర్షం పడింది. వర్షం ఆగిపోగానే ఎండ కాసింది. ఈ సమ యంలో అరగంటపాటు ఇంద్రదనస్సు రామసముద్రం పట్టణంపైనే ఏర్పడింది. పట్టణ ప్రజలు, యువకులు, మహిళలు ఈ ఇంద్రదనస్సును సెల్‌ఫోన్‌లో బందించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ రామచంద్రయ్య

ఒంటిమిట్ట జూలై5 ప్రభాతవార్త:



మండలంలోని చిన్నకొత్తపల్లి, దర్జీపల్లి లోని పలు కుటుంబాలను బుధవారం ఎమ్మెల్సీ రామచంద్రయ్య పరామర్శించారు. చిన్న కొత్తపల్లిలోని తెలుగుదేశంపార్టీ మండల ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు సోదరుడుబాబు గత కొద్ది రోజుల క్రితం మృతి చేందారు.ఆప్పుడు ఆందుబాటులో లేక పోవడంతో ఎమ్మెల్సీ రామచంద్రయ్య రాలేక పోయారు. బుదవారం ఉదయం ఆయన చిన్న కొత్తపల్లి కు విచ్చేసి ఈ కుటుంబాన్ని పరామర్శించారు.ఆన్ని విదాల ఆదుకుంటామని తెలిపారు. మండల టిడిపి సీనియర్‌నాయకుడు మామిడి శ్రీనివాసులు ఇంటికి వెళ్ళి ఆతనిని పరామర్శించారు.తరువాత దర్జీపల్లిలోని సుబ్బారెడ్డి గత కొన్ని రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ఆన్ని విదాల ఆదుకుంటూమని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తనయుడు విష్ణు, మండల టిడిపి ప్రదానకార్యదర్శి బొబ్బిలిరాయుడు,మాజీ ఎంపి టిసి గజ్జల నరసింహారెడ్డి, మామిడి సుబ్బరాయుడు, ఈశ్వరయ్య, గోపాలకృష్ణ, శ్రీరా ములు, సుబ్బయ్య, కృష్ణయ్య, రామసుబ్బయ్య, శీను, లక్ష్మిరెడ్డి, భరత్‌రెడ్డి, చిన్నపరెడ్డి, పిచ్చయ్య, ఐవారయ్య నాయకులు

## ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

పెద్దమండ్యం జులై 7 ప్రభాతవార్త



పెద్దమండ్యంలో పఠాన్ మస్తాన్ ఖాన్ ఆద్వర్యంలో నిర్వహించన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మదనపల్లె ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్యశాల వైద్యులు సాంబ, సాదిక్,అమిత్‌కుమార్,అరుణలు వైద్య సేవలు అందించారు. సుమారు వంద మందికి ఉచితంగా చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అందులో 25మందకి ఆపరేషన్‌లకు ఎంపిక చేసి వారిని ఆసు పత్రికి తీసుకువెళ్ళి స్వంత ఖర్చుతో ఆపరేషన్‌లుచేసి పంపిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారిపై ఎమ్మెల్యేకి ఫిర్యాదు

పుల్లంపేట, జులై 5 ప్రభాతవార్త

పుల్లంపేట మండల ప్రత్యేక అధికారి త్యాగరాజుపై మండల వైసిపి నాయకులు, రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులుకు బుధవారం ఫిర్యాదు చేశారు. మంగళవారం అనంతయ్యగారిపల్లెలోను, బుధవారం జాగువారిపల్లెలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కొంత స్పీడుగా వెళుతూ సచివాలయ వాలంటీర్లను, సచివాలయ సిబ్బందికి మెమోలు ఇచ్చారని ఆ నాయకులు ఎమ్మెల్యేకి తెలియజేశారు. వారిపై చర్యలు తీసుకుంటామని గట్టిగా మాట్లాడుతూ వాలంటీర్లను భయపెడుతున్నారని వారు పేర్కొన్నారు. అయితే ప్రత్యేక అధికారి మాత్రం పనితీరు మెరుగుపరుచుకోవాలని, కలెక్టర్ చెప్పిన విషయాల్లో వారి పనితీరు శాతం సంతృప్తికరంగా లేకుంటే చర్యలు తీసుకుంటామని కూడా సమాచారం. ఈ విషయంలో వైసిపి నాయకులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసి ఆయనతో మాట్లాడాలని, స్పీడు తగ్గేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరటం కొసమెరుపు.

## సహకార రుణాలను సద్వినియోగం చేసుకోండి

లక్కిరెడ్డిపల్లె, జులై 5, ప్రభాతవార్త:

సహకార రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహకార పర్సనల్ ఇన్‌ఛార్జి సిద్ధక రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మద్దిరేవుల సహకార సంఘం కార్యాలయంలో 2023 సంవత్సరం ఖరీఫ్‌కు సంబంధించిన 18 మంది రైతులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తీసుకున్న దీర్ఘకాలిక రుణాలను రైతులు సకాలంలో చెల్లించి మళ్లీ కొత్త రుణాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో సుబ్బారెడ్డి, మేనేజర్ అశోక్‌కుమార్, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శప్రాయుడు సీతారామరాజు

పోరుమామిళ్ళ రూరల్, జులై 05ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ నరేష్ ఆదేశాల మేరకు చరిత్ర అధ్యాపకులు పి.వి. శివారెడ్డి ఆధ్వర్యంలో స్వాత ంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు 126 జయంతి వేడుకలు స్కిల్ హబ్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సబిత, గుర్రమ్మ, వై. నరసింహారెడ్డి, స్కిల్ హబ్ ట్రైనర్ మోహన్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు ఎకరాకు పదివేలు సాగు సహాయం చేయాలి : సిపిఐ

పోరుమామిళ్ళ రూరల్, జులై 05ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరహాలో మన రాష్ట్రంలో కూడా రైతులకు ఎకరాకు 10,000 చొప్పున పెట్టుబడి సహాయం అందించాలని సిపిఐ పట్టణ, మండల కార్యదర్శులు రవికుమార్, పిడుగు మస్తాన్, కోడూరు కేశవలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బుధవారం పోరుమామిళ్ళ మండల డిప్యూటి తహశీల్దార్ సంజీవరెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఉపయోగపడే ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఉచితంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించాలని డిమాండ్ చేశారు.

## జగనన్న సురక్ష పథకంలో 11 రకాల ధృవీకరణ పత్రాలు

- మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి



బద్వేలు అర్బన్, జూలై 05 ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ 11 రకాల ధృవీకరణ పత్రాలను ఉచితంగా సచివాలయాలలో అందజేయడం జరుగుతుందని మున్సిపల్ ఛైర్మెన్ వాక మళ్ళ రాజగోపాల్ రెడ్డి, కన్వీనర్ ఈగ యద్దారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు వంకెల పోలిరెడ్డి, మున్సిపల్ కమీ షనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. తొట్టిగారిపల్లెలో జగనన్న సురక్ష కార్యక్ర మాన్ని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ముంగిటకే ప్రభుత్వ పథకాలు చేర్చే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా సచివాలయాలను, వాలంటీరు వ్యవస్థను ఏర్పాటుచేసి ఇంటింటికీ వాలంటీర్లు వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకొని త్వరితగతిన వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం పలు రకాల ధృవపత్రాలను పలువురికి అందజేయడం జరిగిందన్నారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి లబ్ధిదారులు ఏ పథకానికి అర్హులో గుర్తించి వారి పేర్లు నమోదు చేసుకొని పథకాలు వారికి అందే విధంగా వాలంటీర్లు కృషి చేయాలని, వాలంటీర్లే లబ్ధిదారులకు మూలస్తంభాలు లాంటి వారని ఆయన అన్నారు.

## నేడు చిట్వేలిలో 'జునోసిస్ డే'

చిట్వేలి, జులై 5 ప్రభాతవార్త

చిట్వేలి ప్రాంతీయ పశువైద్యశాలలో గురువారం 'జునోసిస్ డే' నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కెడి వరప్రసాద్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ వెటర్నరి కౌన్సిలర్ డైరెక్టర్ రిజిస్ట్రార్ డాక్టర్ రాయుడు, రాజంపేట డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చెన్నక్రిష్ణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. పెంపుడు కుక్కలకు కుటుంబ నియంత్రణ చికిత్సతో పాటు ర్యాబిస్ వ్యాధి సోకకుండా టీకాలు వేయడం జరుగుతుందని, మండల పరిధిలో పెంపుడు కుక్కల యజమానులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని డాక్టర్ కెడి వరప్రసాద్ పేర్కొన్నారు.

## 3వ వార్డు ఫాతిమా మసీద్ ఆవరణంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం

బద్వేలు అర్బన్, జూలై 5 ప్రభాతవార్త:



3వ వార్డు ఫాతిమా మసీద్ ఆవరణంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేస్తున్న చేయిస్తున్న రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా బిగ్ బాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో అంటు వ్యాధులు విజృంభించకుండా అన్ని రకాల చెత్తను వ్యక్తపదార్థాలను సక్రమంగా నిర్మూలించగా నిర్లక్ష్యం చేయడం బహిరంగ మలవిసర్జన బహిరంగ మురికి నీటి పారుదల కలుషితమైన నీరు తాగడం మన ఇండ్ల నుండి వచ్చే చెత్తను శాస్త్రీయంగా నిర్మూలించకపోవడం వలన దోమలు పుట్టి, పెరిగి, అంటు వ్యాధులను వ్యాపింప చేస్తున్నాయిచెత్త నిర్మూలన కార్యక్రమానికి దీర్ఘకాల వ్యూహం ఈనాటి తక్షణ అవసరం కాబట్టి పట్టణ ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆయన కోరారు.

## కాంట్రాక్టు ఎఎన్ఎం మృతిపై విచారిస్తున్న డిప్యూటి డిఎంహెచ్ఓ

నందలూరు, జులై 5 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో కాంట్రాక్టు బేసిక్ ద్వారా ఎఎన్ఎంగా పనిచేస్తున్న సుజాత మార్చినెల 10న మృతి చెందారు. ఆమె అనారోగ్య కారణంగా మృతిచెందడంతో సంబంధిత అధికారిని డాక్టర్ సృజన, అన్నమయ్య జిల్లా మెడికల్ హెల్త్ అండ్ అధికారి ఎన్.కొండయ్యకు తెలియజేయడంతో ఆయన పై విషయమై రాజంపేట డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చెన్నకృష్ణ ఆదేశాలు జారీ చేయడంతో నందలూరు వైద్యాధికారిని డాక్టర్ సృజనతో కలిసి నేటి ఉదయం మండలంలోని నాగిరెడ్డిపల్లె పంచాయతిలోని అరవపల్లెలో సుజాత గృహాన్ని సందర్శించి ఆమె మరణం నిమిత్తం తల్లిని ఇంటివారిని విచారించి వివరాలు తెలుసుకున్నారు. చెన్నకృష్ణ మాట్లాడుతూ సుజాత మరణం నిమిత్తం ఆమెకు ప్రభుత్వం రావాల్సిన ఆర్థికసాయం గతంలో 2 లక్షల రూపాయలు కాంట్రాక్టు పనిచేసేవారికి వచ్చేదన్నారు. ఇప్పుడు ప్రత్యేకంగా 3 లక్షలు ఆర్థికసాయం కాంపెన్జేషన్ కొరకు పై అధికారులకు నివేదిక పంపిస్తామని మృతురాలి సుజాత తల్లికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిహెచ్ఓఎస్ అనరబుల్ ప్రెసిడెంట్, మాజీ సిహెచ్ఓ పిల్లి పిచ్చయ్య, యుడిసి సిద్ధరామయ్య, వైద ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లేష్ భౌతిక కాయానికి నివాళులు

లక్కిరెడ్డిపల్లె, జులై 5, ప్రభాతవార్త:



మండలంలోని పాలెం గొల్లపల్లెకు చెందిన బొక్సం మల్లేష్ భౌతిక కాయానికి బుధవారం లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి వారి స్వగ్రామం లో గొల్లపల్లెలో నివాళులు అర్పించారు. మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ చంద్ర, సర్పంచ్ వెంకటరమణ, వాటర్ షెడ్ ఛైర్మన్ నాగముని, ఎంపీటీసీలు శంకర్ నాయుడు, లక్ష్మీ నారాయణ, వైఎస్ఆర్‌సీపీ నాయకులు అలీబాషా, మాజీ సర్పంచ్ వెంకటాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



దువ్వూరు, జులై 5, ప్రభాతవార్త:

వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక బస్టాండులోను, మురళీనగర్ మిట్ట వద్ద, జాతీయ రహ దారిపై వివిధ వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలకు రికార్డులు సక్రమంగా లేకపోవడం తో జరిమానాలు విధించారు. డ్రైవర్లతో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని అలాగే వాహనాలకు చెందిన రికార్డులను ఉంచుకోవాలన్నారు. రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపా రు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవన్నారు.

## రైతుభరోసా కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి

నందలూరు, జులై 5 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని రైతుభరోసా కేంద్రాన్ని బుధవారం జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ నందలూరు-2 రైతు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేయడం జరిగిందని, యంత్రసేవా పథకం, ఖరీఫ్‌లో వేసే పంటల గురించి వివరాలు అడగడం జరిగింది. రైతుభరోసా కేంద్ర పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసుకొన్న పంటలు వాటికి అవసరమయ్యే విత్తనాలు, ఎరువులు వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో మండల వ్యవసాయాధికారి జి.మల్లికార్జున, వ్యవసాయ సహాయకులు షణ్ముఖ శ్రీనివాస్ హాజరవ్వడం జరిగింది.

## వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా మోడపోతుల రాము ఎంపిక

నందలూరు, జులై 5 ప్రభాతవార్త

నందలూరు వాకర్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్టు బోర్డుపర్సన్ శ్రీ ఆర్కాట్ కృష్ణప్రసాద్(తిరుపతి) వారి ఆదేశాల మేరకు బుధవారం వాకర్స్ ఇంటర్నేషనల్ డ్రిస్టిక్-302 నందలూరు క్లబ్ ప్రెసిడెంట్‌గా మోడపోతుల రాము, జనరల్ సెక్రటరిగా జంగంశెట్టి హరిప్రసాద్, ట్రెజరర్‌గా గాడి సునీల్‌రెడ్డిలను ఎంపిక చేసి వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటి గవర్నర్ మన్నెం రామమోహన్ చేతులమీదుగా నియామకపత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ గ్రౌండ్‌కు పలుమార్లు మరమ్మతుల కోసం మోడపోతుల రాము, జంగంశెట్టి హరిప్రసాద్‌లు తమవంతు కృషి చేయడమేగాకుండా వాకర్స్‌క్లబ్ ద్వారా జరిగిన అనేక సేవా కార్యక్రమాలను సహకారం అందజేయడం జరిగిందని వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటి గవర్నర్ మన్నెం రామమోహన్ తెలియజేశారు. అనంతరం వాకర్స్ ప్రతినిధులు నూతన ప్రెసిడెంట్ మోడపోతుల రాము, జంగంశెట్టి హరిప్రసాద్‌లకు శుభాకాంక్షలు తెలిపి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ కుర్రా మణియాదవ్, శ్యామబోయిన గురుప్రసాద్, జంగంశెట్టి చంద్ర, ఆంథ్రూస్(ఆర్‌టిసి డిపార్టుమెంట్), ఉప్పుశెట్టి సుధీర్, నడివీధి సుధాకర్, మారయ్య, రిలాక్స్ రామచంద్రారెడ్డి, టైలర్‌బాబు తదితర వాకర్స్ పాల్గొనడం జరిగింది.

## జగనన్న సురక్ష నిరుపేదలకు రక్షణ కవచం

– మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేంద్ర

**తంబళ్లపల్లె, జులై 5, ప్రభాతవార్త:**



రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రికలో ఒకటిగా జగనన్న సురక్ష కార్యక్రమం నిరుపేదలకు రక్షణ కవచంగా నిలిచినట్లు ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంట్ల సురేంద్ర కొనియాడారు. బుధవారం మండలం లోని ఎద్దులవారిపల్లెలో జనగన్న సురక్ష కార్యక్రమం జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సం దప్ప ఆధ్వర్యంలో అశేష జనంతో జరిగింది. ఈ సందర్భంగా వాటర్‌షెడ్ ఛైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పాలిట దేవుడిగా నిలిచారని ఆయనకు తోడుగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిల పాలనలో తంబళ్లపల్లె చరిత్రలో లేని అభివృద్ధి జరిగినట్లు చెప్పారు. ఎంపీటీసీ కరీముల్లా మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నిరుపేద ప్రజల ఇంటి గడపకే సౌకర్యాలు తెచ్చిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. అనంతరం ఎద్దులవారి పల్లి, పంచాల మర్రి, ఎర్రసానిపల్లె పంచాయతీలలోని పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీతో పాటు ఆధార్ సమస్యల పరిష్కారం చేశారు. ఈ కార్య క్రమంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మీపతి, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహ సీల్దార్ శ్రీని వాసులు, ఏవో ఆనంద్‌కుమార్, వైకాపా మండల అధ్యక్షుడు చౌడే శ్వర, వీరభద్ర, సచివాలయ కన్వీనర్లు రమణారెడ్డి, రవీంద్ర, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజ నప్ప, సీసీ భవాని శంకర్, కార్యదర్శులు వహీద్ వల్లీ, రఘునాథ్, గీతాలక్ష్మి, అధికారులు, మహిళా సంఘాలు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మరోసారి వైకాపా గల్ఫ్, కువైట్ కన్వీనర్లుగా

ఇలియాస్ బీహెచ్, ముమ్మడి బాలిరెడ్డి

**కడప కార్పొరేషన్, జులై 5, ప్రభాతవార్త:**



గల్ఫ్‌లో రాజకీయాలకు పునాది వేసిన ఇలియాస్ బీహెచ్, వ్యాపారవేత్త సామా జిక సేవకులు ముమ్మడి బాలిరెడ్డి లకు వైకాపా గల్ఫ్, కువైట్ కన్వీనర్లుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి నియ మించారు. ఇలియాస్, బాలిరెడ్డిలు మాట్లా డుతూ మాపై నమ్మకంతో మరోసారి గల్ఫ్, కువైట్ కన్వీనర్లుగా నియమిం చినం దుకు సీఎం జగన్‌కు, సహకరించిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, గ్లోబల్ కన్వీనరు మేడపాటి వెంకట్, ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషాలకు కృతజ్ఞతలు చెప్పారు. అలాగే ఎంపీలు వైఎస్.అవినాష్‌రెడ్డి, మిథున్‌రెడ్డికి, కడప మేయర్ సురేష్‌బాబు, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, మేడాలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే గల్ఫ్‌లోని 6 దేశాల కన్వీనర్లుగా నియమితులైన యూఏఈ కన్వీనర్ సయ్యద్ అక్రంకు, ఖతర్ కన్వీనర్ దొండపాటి శశికిరణ్, సౌదీ కన్వీనర్ రివల్ ఆంథోని, బెహ్రాయిన్ కన్వీనరు బలరాం రాజు, ఒమన్ కన్వీనర్ బాలకృష్ణ, గల్ఫ్ కోకన్వీనర్ గోవిందు నాగరాజుకు, యూఏఈ అడ్వైజరీ కమిటీ సభ్యులు సోమిరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిను అభినందించారు.

## సంక్షేమ పథకాలతో ప్రతి పేద కుటుంబానికి లబ్ధి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

**ప్రొద్దుటూరు జులై 5, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు నియోజక వర్గంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల తో ప్రతి పేద కుటుంబానికి 4,5 పథ కాల లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీనివాస నగర్ లో 9వ వార్డు కౌన్సిలర్ సత్యం 14వ వార్డు కౌన్సిలర్ జిలాని 15వ వార్డు కౌన్సిలర్ ఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 10, 15, 16 సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వైయస్ జగన్మో హన్ రెడ్డి సంక్షేమ పథకాలతో నాలుగు లేక ఐదు పథకాలు లబ్ధి చేకూరాయ న్నారు. గత చంద్రబాబు పాలనలో ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు తిరిగి 2024లో చంద్రబాబు అధికా రం కోసం ఓటు అడిగేందుకు అబద్ధపు వాగ్దానాలతో మీ ముందుకు వస్తారని ఇలాంటి పరిస్థితుల్లో నమ్మవద్దని ప్రజ లకు విజ్ఞప్తి చేశారు. ఎంతో మేలు చేస్తున్న ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సి లర్లు సత్యం జిలాని భాష ఎన్వి సుబ్బారెడ్డి వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి పగడాల దస్తగిరి మున్సి పల్ కమిషనర్ పివి రమణయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**ప్రొద్దుటూరు జులై 5, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు నియోజక వర్గం లోని వైసిపి క్రియాశీలక కార్యకర్త లకు దురదృష్టవశాత్తు ఎలాంటి అపా యం కలిగినా వారి కుటుంబాలకు అం డగా ఉంటానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భరోసా ఇచ్చారు. బుధ వారం స్థానిక దొరసానిపల్లి గ్రామంలో ఇటీవల దురదృష్టవశాత్తు గుండ పోటుతో మృతి చెందిన సచివాలయ కన్వీనర్ సైనాదం సుబ్రహ్మణ్యం ఇంటిని సందర్శించి భార్య లక్ష్మి కుమారుడు ధను సాయి కుమార్తె పుణ్య కీర్తనలు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఇంటి పెద్దదిక్కు కోల్పోయిన ఆ కుటుంబానికి ఇంటి ఖర్చులకే మూడు లక్షల రూపాయలు నగదు కుమార్తె పుణ్య కీర్తి వివాహ సమయానికి ఉపయోగపడేలా పది లక్షల బాండు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ సుబ్ర హ్మణ్యం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసే వారిని తెలి పారు అలాంటి వ్యక్తి దురదృష్టవశాత్తు గుండెపోటుతో మరణించడం బాధాకర మన్నారు. సుబ్రమణ్యం భార్య లక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఆర్థికంగా ఆదుకోవడం తనకు ఊరట కలిగించిందన్నారు. దేవుడిలాగా తమ కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే రాచమల్లుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దొరసానిపల్లె గ్రామ సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ మునివర ఉప సర్పంచ్ లక్ష్మినారాయణ రెడ్డి వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి మండలాధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్ మాజీ సర్పంచ్ చౌటపల్లి లక్ష్మిరెడ్డి ఎంపిటిసి మేరీ వైసిపి మండల కన్వీనర్ మార్తల ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కురబలకోటలో జగనన్న సురక్ష

**కురబలకోట, జులై 5 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కురబలకోటలో గురువారం ఉదయం 10గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ సుజాత మనో హర్ తెలిపారు. గ్రామ సచివాలయం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని 11రకాల సర్టిఫికెట్లు లబ్దిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొనాలన్నారు.

## నేటి నుంచి మహాభారత యజ్ఞం

**కేవి.పల్లె, జూలై 05 ప్రభాతవార్తః**

మండలంలోని మహల్‌రాజుపల్లె పంచాయతీ మహల్ క్రాసులో మహాభారత యజ్ఞం జరుగునట్లు నిర్వాహకులు తెదేపా నాయకుడు మదనమోహన్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పగలు హరికథ, రాత్రి నాటకం, ప్రదర్శిస్తారని చెప్పారు. 18 రోజులు మహాభారత యజ్ఞ ం జరుగుతుందని చుటుపక్కల గ్రామ ప్రజలు హాజరై భారతం విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్ఎస్‌యూ 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కడప ఎడ్యుకేషన్, జులై 5, ప్రభాతవార్త:**

రెవల్యూషనరీ విద్యార్థి సంఘం (ఆర్ఎస్‌యూ) 9వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ ఆర్ఎస్‌యూ జెండా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 జులై 5న విద్యారంగ సమస్యల పరిష్కారం, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి, విభజన హామీలు, సాధన వీటి లక్ష్యంగా ఆర్ఎస్‌యూ ఏర్పడిందని తెలిపారు. గత 9 సంవత్స రాలుగా ప్రభుత్వ విద్యా రంగ సమస్యలు పరిష్కారంతో పాటు ఉక్కు పరిశ్రమ విబజన హామీల సాధన కోసం ఢిల్లీ స్థాయిలో ఉద్యమాన్ని నడిపించడం జరిగిం దన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా ప్రభు త్వ నిబంధనలు పాటించని కార్పొరేట్ విద్యా సంస్థలకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్త విద్యా రంగ సమస్యల పరిష్కారం, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న ద్రోహానికి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేస్తామని, నిరు ద్యోగ సమస్య పరిష్కారంతో పాటు ఏపీకి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కోసం పరిశ్రమల కోసం ఆర్ఎస్‌యూ పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో హరి, ప్రమోద్, మదన్‌కుమార్, చక్రపాణి, రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జులై నెలాఖరులోగా పీఎం కిసాన్ ఈకెవైసి చేయించుకోవాలి

– వ్యవసాయాధికారి నాగేశ్వరరావు

**కమలాపురం, జులై 5, ప్రభాతవార్త:**



కమలాపురం మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో పీఎం కిసాన్ ఈకేవైసీని బుధవారం జిల్లా వ్యవసాయాధికారి అయితా నాగేశ్వరరావు పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పీఎంకిసాన్ ఈకేవైసీ పెండింగ్ ఉన్న రైతు లు తప్పనిసరిగా సంబంధిత ఆర్‌బీకేలలో ఈ నెలాఖరులోగా పూర్తి చేసు కోవా లని తెలిపారు. లేని పక్షంలో పీఎం కిసాన్ నగదు జమ కాదని వివ రించారు. ఎన్‌పీసీఐ లింకు చేసుకోవాలని లేదా పోస్టాఫీసులో అకౌంట్ ఓపెన్ చేసుకుంటే ఎన్‌పీసీఐ లింక్ అవుతుందన్నారు. చెన్నారెడ్డిపల్లి గ్రామంలో మినుము పంటను పరిశీలించారు. పంటలో పాటించాల్సిన మెళకువలను రైతులకు తెలిపారు. బిందు సేద్యం తుంపర సేద్యం పరికరాలు కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి, జేడీ ఆఫీస్ ఏడీఏ మాధవి, ఏవోలు సుమంత్‌రెడ్డి, సరస్వతి, వ్యవసాయ విస్తరణాధికారి దస్తగిరి, వీఏఏ వెంకటేష్ రాజు పాల్గొన్నారు.

## కమలాపురం నూతన తహసీల్దారుగా సరస్వతి

**కమలాపురం, జులై 5, ప్రభాతవార్త:**



కమలాపురం నూతన తహసీల్దారుగా సరస్వతి బుధ వారం బాధ్యతలు స్వీక రించారు. ఈమె చెన్నూరు నుంచి బదిలీ పై రావడం జరిగింది. చెన్నూరుకు నూతన తహసీ ల్దారుగా పఠాన్ అలీ ఖాన్ నియమితులయ్యారు. ఈయన కమలా పురం నుంచి చెన్నూరుకు బదిలీ అయ్యారు.

## పేదల అభ్యున్నతి కోసం జగనన్న సురక్ష..!

– సి.కె.దిన్నె జడ్పీటీసీ నరేన్ రామానుజులరెడ్డి

**కమలాపురం, జులై 5, ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్న సురక్ష కార్య క్రమం పేదల అభ్యున్నతి కోసమే అని సి.కె.దిన్నె జడ్పీటీసీ యువ నాయ కుడు నరేన్ రామానుజులరెడ్డి పేర్కొ న్నారు. బుధవారం మండలంలోని ఎల్లారె డ్డిపల్లి గ్రామ పంచాయతీ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతోందన్నారు. ప్రజలకు సంబంధించిన 11 రకాల పత్రాలను ఉచితంగా అందజేయడం శుభ పరిణామమన్నారు. ముఖ్యం గా రైతులకు కౌలు కార్డులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఫ్యామిలీ మెం బర్ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ పత్రాలు ఇలా అన్ని రకాల వాటిని అందిం చడం జరిగిందని పేర్కొన్నారు. సీఎం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు వంద శాతం అమలు చేయడం జరిగిందన్నారు. ఆయన పాలనను దృష్టిలో ఉంచుకొని మరో సారి సీఎంగా గెలిపించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మండల స్థాయి అధికారులు, పంచా యతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీపీపీలో వ్యక్తి అనుమానాస్పద మృతి


**ప్రొద్దుటూరు క్రైం, జులై 5, ప్రభాతవార్త:**



ఎర్రగుంట్ల మండల పరిధిలోని ఆర్టీపీపీలో పని చేస్తున్న ఉద్యోగి బుధ వారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మృతుడు తొండూరు మండ లం తుమ్మలపల్లె భాస్కర్‌రెడ్డిగా గుర్తిం చారు. సంఘటనా స్థలాన్ని కార్మికులు, ఉద్యో గులు పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ విషయం హత్యగా నిర్ధారిస్తే వారి కుటుంబానికి రావాల్సిన రాయితీలు, ఉద్యోగం తదితర బెనిఫిట్లు గురించి కొంత ఇబ్బంది కలుగుతుందని అధికారులు చెప్పడంతో ఇది హత్యగా అనుమానం ఉన్నా గోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం. మృతుడి పక్కన రాడ్డు ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. పనిలో భాగంగా పై నుంచి కింద పడ్డాడా లేక ఎవరైనా రాడ్డుతో కొట్టి చంపారా అని తోటి ఉద్యోగులు అనుకుంటున్నారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో వెల్లడి కావాల్సి ఉంది.

## డిప్యూటీ మేయర్ బి.ఆరీఫుల్లా బిజెపికి రాజీనామా

**కడప కార్పొరేషన్, జులై 5, ప్రభాతవార్త:**




బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ డిప్యూటీ మేయర్ బి.ఆరీఫుల్లా బుధవారం ప్రకటించారు. ఏపీ అభివృద్ధికి నిర్లక్ష్యం చేయడమే కాక నాయకత్వం సరిగా లేనందున పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. కడప, మంగళ గిరిలో గల అనుచరులు హితులు, శ్రేయోభిలాషు లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి వారి సలహాలు, సూచనల మేరకు భవి ష్యత్తు కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఇక మీదట ప్రజా సంఘాలతో కలిసి ప్రజా సమస్యలపై స్పందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర బలోపేతం చేస్తానని ఆరీఫుల్లా తెలిపారు.

## జగనన్న సురక్షతో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం

– వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్

**కడప కార్పొరేషన్, జులై 5, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ఎన్నో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. బుధవారం మారుతీ నగర్‌లోని అఫ్జల్‌ఖాన్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి 31 వరకు నిర్వ హించే ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మండల అధికారు లు ప్రజల ఇళ్ల వద్దకే వెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. భూ సమస్యలు, పెన్షన్ సమస్యలు, రేషన్ కార్డు, ఆధార్‌కార్డు సమస్యలు వెంటనే పరి ష్కారం అవుతున్నాయన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల సంక్షేమ పథకాలకు అర్హులు కాకుండా పోతున్నారని అలాంటి వారికి ఈ కార్య క్రమం ద్వారా మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే 11 రకాల సేవలకు సంబం ధించిన సర్టిఫికెట్లను పూర్తి ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు.

## రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్


**కడప వైద్యవిభాగం, జులై 5, ప్రభాతవార్త:**



మణిపూర్ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారు. ఏమి లాభం ఏం ప్రయోజనం దేశంలో కాంగ్రెస్ వస్తేనే అందరికీ మంచి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ అన్నారు. బుధ వారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 2 నెలల నుంచి మణిపూర్ రాష్ట్ర మొత్తం మండుతోంది. ఉత్తరాఖండ్ ప్రజలు బీజేపీకి ఓటు వేయడంతో అక్కడ అల్లర్లు జరుగుతున్నాయి. మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం ఉంది కాబట్టి హింసా త్మక సంఘటనలు, అల్లర్లు జరుగుతున్నాయి. బీజేపీకి ఓటు వేయడం అంటే అల్లర్లను కొని తెచ్చుకోవడమేనని కావునా ప్రజలు ఆలోచించి త్వరలో రాబోయే 4 రాష్ట్రాల ఎన్నికల్లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించుకొని ప్రశాంత వాతావరణాన్ని కోరుకుందామన్నారు. 2 కులాల మధ్య జరుగుతున్న హింసాత్మక సంఘటనలు అణచివేసే దానికి ఏ ఒక్క బీజేపీ నాయకుడు సాహసిం చక పోవడం ఎంత దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసుకొని ప్రశాంతంగా బతుకుదామని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పెనుమల ఓబులేసు, కె.గంగాధర్, మైనార్టీ నాయకులు అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## యనమల రామకృష్ణునికి ఘన స్వాగతం..

**కడప వైద్యవిభాగం, జులై 5, ప్రభాతవార్త:**



కడప ఎయిర్‌పోర్టు వద్ద బుధవారం మాజీ మంత్రి తెదేపా శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామృష్ణుడుకు ఆ పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కడప తెదేపా నియో జక వర్గ ఇన్‌ఛార్జి వవి.ఎస్.అమీర్‌బాబు, తెదేపా ఆర్గనైజర్ సెక్రటరీ బుర్రి రెడ్డయ్య యాదవ్, కడప తెదేపా యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, తెదేపా రాష్ట్ర ఆర్గ నైజర్ సెక్రటరీ సుబ్బరాయుడు, కొమ్మలపాటి 47వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, మృత్యుంజయకుంట రమేష్‌బాబు, రాయల్ కరీముల్లా పాల్గొ న్నారు. మాజీ మంత్రి తెదేపా శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణ ను ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జి డా.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కడప జిల్లా సాధికార సమితి అధ్యక్షులు చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్, నాగార్జున బాబు ఆయనను శాలువా కప్పి సత్కరించారు.

## 7 నుంచి కడపలో ఏపీ గైనిక్ సొసైటీ 8వ వార్షిక సదస్సు


**కడప వైద్యవిభాగం, జులై 5, ప్రభాతవార్త:**



ఈనెల 7వ తేదీ నుంచి 9 వరకు కడప నగరంలోని మాధవి కన్వెన్షన్ సెం టర్‌లో ఏపీ అబ్స్ట్రిక్స్ అండ్ గైనకాలజీ సొసైటీ 8వ వార్షికోత్సవ సదస్సు ను నిర్వహించనున్నారు. రాష్ట్ర స్థాయి సద స్సు కావడంతో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో పేరు పొందిన ప్రముఖ గైనకాలజిస్టులు, వక్తలు, అధ్యాప కులు హాజు కానున్నారు. 8వ ఏపీసీఓజీకి సంబంధించిన వివరాలను ఏపీ గైనిక్ సొసైటీ ఆర్గనైజింగ్ ఛైర్‌పర్సన్, కడప గైనిక్ సొసైటీ ప్రెసిడెంట్ డా.పద్మలత యూరాశి, ఏపీ గైనిక్ సొసైటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, కడప గైనిక్ సొసైటీ సెక్రటరీ డా.వై.ప్రమోదరెడ్డిలు బుధవారం స్థానిక ఐఎంఏ హాలులో మీడియాకు వెల్లడిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప అబ్స్ట్రిక్స్ అండ్ గైనకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో 9 వరకు కడపలో 8వ ఏపీసీఓజీ వార్షిక సదస్సు నిర్వ హిస్తున్నామన్నారు. ఈ సదస్సులో స్త్రీ వ్యాధులు, గర్భకోశ సంబంధిత వ్యా ధులు, సంతాన సాఫల్యత అంశాలపై ప్రముఖ గైనకాలజిస్ట్‌లతో వర్క్ షాప్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రమాదకర ప్రసవాలు, సాధారణ కాన్పులు, సిజేరియన్లు, ఒబేసిటీ, లాప్రోస్కోపిక్ సర్జరీలు, గైనకాలజీ వైద్య విభాగంలో అత్యాధునిక సాంకేతిక అంశాలపై నిష్ణాతులు వివరిస్తారన్నారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో పేరు పొందిన గైనకాలజిస్టులు, అధ్యాపకులు, వక్తలు రానున్నట్లు తెలిపారు.

## కోసువారిపల్లె అభివృద్ధి దశ దిశ నిర్దేశకులు మీరే..

– సర్పంచ్ విజయలక్ష్మి



**తంబళ్లపల్లె, జులై 5, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె పంచాయతీ అభివృద్ధి దశ దిశ నిర్దేశ కులు మీరే అని సర్పంచ్ విజయలక్ష్మి రఘు, మండల ఉపాధ్యక్షుడు కోటిరెడ్డిలు అన్నారు. బుధవారం కోసువారిపల్లె హైస్కూలు హెచ్‌ఎం రమణారెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ అధికారి అనుపమలను సర్పంచ్ విజయలక్ష్మి, రఘు, మండల ఉపాధ్యక్షుడు కోటిరెడ్డి ఆధ్వర్యలో వారిని ఘనంగా సత్కరించి స్వాగతించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సారథ్యంలో పంచాయతీ అభివృద్ధి చెందిందని దీనికి తోడు కోసువారిపల్లె హైస్కూలు విద్యా ర్థులు విద్యతో పాటు క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరడానికి కృషి చేయాలని అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి ఒక్కరికి సకాలంలో వైద్యం అందించడానికి ఇరువురు కృషి చేయాలని కోరారు. దీనిపై హెచ్‌ఎం, మెడికల్ ఆఫీసర్‌లు స్పందిస్తూ కోసువారిపల్లె పంచాయతీ అభివృద్ధిలో భాగంగా సర్పంచ్, మండల ఉపాధ్యక్షుడు ఇస్తున్న సహకారం హర్షనీయమని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి ఆశయ సాధనకు శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆర్బీకే మెంబర్ శంకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, హైస్కూలు అధ్యాపక బృందంతో పాటు ఆసుపత్రి సిబ్బంది, వైకాపా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీపీపీలో వ్యక్తి అనుమానాస్పద మృతి

**ప్రొద్దుటూరు క్రైం, జులై 5, ప్రభాతవార్త:**

ఎర్రగుంట్ల మండల పరిధిలోని ఆర్టీపీపీలో పని చేస్తున్న ఉద్యోగి బుధవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మృతుడు తొండూరు మండలం తుమ్మల పల్లె భాస్కర్‌రెడ్డిగా గుర్తించారు. సంఘటనా స్థలాన్ని కార్మికులు, ఉద్యో గులు పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ విషయం హత్యగా నిర్ధారిస్తే వారి కుటుంబానికి రావాల్సిన రాయితీలు, ఉద్యోగం తదితర బెనిఫిట్లు గురించి కొంత ఇబ్బంది కలుగుతుందని అధికారులు చెప్పడంతో ఇది హత్యగా అనుమానం ఉన్నా గోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం. మృతుడి పక్కన రాడ్డు ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. పనిలో భాగంగా పై నుంచి కింద పడ్డాడా లేక ఎవరైనా రాడ్డుతో కొట్టి చంపారా అని తోటి ఉద్యోగులు అనుకుంటున్నారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో వెల్లడి కావాల్సి ఉంది.

## నేటి నుంచి సదరం స్లాట్ బుకింగ్ చేసుకోండి

**తంబళ్లపల్లె, జులై 5, ప్రభాతవార్త:**

మండలంలోని అంగవైకల్యం పొందిన వారు గురువారం నుంచి సెప్టెంబరు నెల వరకు సదరం స్లాట్ బుకింగ్ చేసుకొని శాశ్వత సర్టిఫికెట్లు పొందాలని మండల వైకాపా అధ్య క్షుడు రేపన చౌడేశ్వర పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టా త్మకం గా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా అభ్యర్థులు తమ పేర్లను గ్రామ సచివాలయంలో నమోదు చేసుకోవా లన్నారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి వైద్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వా సుపత్రిలో సదరం క్యాంప్‌లో ఆర్థోపెడిక్, మానసిక, కంటి, ఈఎన్‌టీ వైద్యులు పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి శాశ్వత ధ్రువ పత్రాలు మంజూరు చేస్తారని ఈ అవకాశాన్ని మండలంలోని అంగవైకల్యం పొందిన వారు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కోరారు.

## విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తేవాలి

**ఖాజీపేట జులై 05, ప్రభాతవార్త**



విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లి దండ్రులకు పేరు తీసుకొని రావాలని ఖాజీపేట పద్మ మహిళ మండలి అధ్యక్షు రాలు చిన్న అమ్ములు అన్నారు. కాజీ పేట మండలం కొత్తపేట జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పదో తర గతి విద్యార్థులకు విద్యా సామాగ్రిని పద్మ మహిళా మండలి అధ్యక్షురాలు చిన్న అమ్ములు ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి భాయి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు విద్యా సామాగ్రి అందిస్తున్న పద్మ మహిళ మండలి వారికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యా సామాగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదవాలని కోరారు. చిన్న అమ్ములు మాట్లాడుతూ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వంతో పాటు విద్యార్థుల అభ్యున్నతి కోసం తమ వంతు సహాయంగా ఈ కార్య క్రమా న్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు మహనీయులని ఆదర్శంగా తీసు కొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో పద్మ మహిళ మండలి ముఖ్య సలహాదారులు జూలియన్ రాజు, ఉపాధ్యా యులు సివి ప్రసాద్, శివారెడ్డి, ఫయాజ్,రామకృష్ణ రాజు,లతా,శేఖర్, శర్మ పాల్గొన్నారు.

## కథా రచయితకు అభినందనలు

**ప్రొద్దుటూరు అర్బన్ జులై 05, ప్రభాతవార్త**



స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో బుధ వారం కథారచయిత కాశీవరపు వెంకట సుబ్బయ్యకు కొలకలూరి ఇనాక్ జాతీ య కవితా పురస్కారం ప్రకటించిన సంద ర్భాన్ని పురస్కరించుకుని ఒంటే రు శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి దశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కాశీవరపు వెంకటసుబ్బయ్య కవిగా కథా రచయితగా కడపజిల్లాలో ప్రముఖ స్థానా నికి ఎదిగారని, ఆయన రాసిన " ఎద మీటిన రాగాలు" కవితా సంపుటికి ప్రతి ష్టాకరమైన కొలకలూరి ఇనాక్ జాతీయ కవితా పురస్కారం లభించడం ఆనం దాయం.ఈ పుస్తకం సాహితీ విమర్శకుల ప్రశంసలు కూడా అందు కున్నది. ఆయనను సన్మానించడం మా బాధ్యతగా భావించామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కాశీవరపు వెంకటసుబ్బయ్యకు కొలకలూరి ఇనాక్ జాతీయ కవితా పురస్కారం రావడం ఆయన ప్రతిభకు నిదర్శనమనం. కాశీవరపు వెంకటసుబ్బయ్య గొప్ప సామాజిక సాహిత్యాన్ని సృజించారు. ఈయన కవితలు కథలు పత్రికల్లో ప్రచురితమై రెండు తెలుగు రాష్ట్రాలలో మంచి పేరు తెచ్చాయని కొనియాడారు. కాశీవరపు వెంకట సుబ్బ య్య తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తాను 1990 నుంచి సాహిత్య రంగంలో ఉన్నానని, ప్రసిద్ధ కవి రాధేయతో కలిసి చైతన్య సాహిత్య కళా వేదిక అను సంస్థను స్థాపించి అనేక సాహిత్య కార్య క్రమాలు నిర్వహించామని, తాను రాసిన "ఎద మీటిన రాగాలు" కవితా సంపు టికి కొలకలూరి ఇనాక్ జాతీయ కవితా పురస్కారం రావడం ఆనందంగా ఉం దని తెలిపారు. తుమ్మెద పదాలు, పినాకిని కథలు, మదిని నాటిన ఊసులు మొద లైనా తను ప్రచురించబోయే రచనలను వివరిస్తూ ఈసందర్భంగా చెప్పారు. ఇంకా కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంకాల్ కొండయ్య, కోశాధికారి భోగా గంగాధర్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు రామచంద్ర రఫీక్,శీను, సుధాకర్, రామకృష్ణ పాల్గొని కవి కాశీ వరపు వెంకట సుబ్బయ్యను అభినందించారు.

## డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ పరీక్షా ఫలితాలు విడుదల

**వైవీయూ జులై 05, ప్రభాతవార్త**



కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వ విద్యా లయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కి టెక్చర్ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విభాగా లకు సంబంధించిన రెండవ సెమిస్టర్, ఆరవ సెమిస్టర్, రెగ్యులర్ పరీక్షా ఫలితా లను విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి.సురేంద్రనాథ్‌రెడ్డి విడు దల చేశారు. బుధవారం విశ్వవిద్యాలయంలో పరీక్ష విభాగంతో కలిసి ఫలితా లను స్క్రీన్ పై విడుదల చేశారు. వైస్ చాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ రెండవ సెమిస్టర్ కాలేజ్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ లో 60వ శాతం, ఆరవ సెమిస్టర్ కాలేజ్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ లో 91 శాతం మంది ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్‌సైట్‌లో పొందు పరిచామన్నారు. అతి తక్కువ సమయంలోనే పరీక్ష ఫలి తాలను విడుదల చేసేందుకు కృషి చేసిన పరీక్ష విభాగంను వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ అభినందించారు. కార్య క్రమంలో డిప్యూటీ రిజిస్టర్ రాజేష్‌కుమార్ రెడ్డి, అదనపు పరీక్షా నియంత్రణ అధికారి డాక్టర్ ఇ.సి.సుప్రియ, పరీక్షల నియంత్రణ సహాయ అధికారి ఉదయ ప్రకాష్ రెడ్డి, ప్రవళిక పాల్గొన్నారు.

## 7న డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూలో మెగా రక్తదాన శిబిరం

**వైవీయూ జులై 05, ప్రభాతవార్త**

కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వ విద్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.అంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ. సురేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.

## ఇరువర్గాల మధ్య ఘర్షణ

10మందికి గాయాలు... 9 మందిపై కేసు నమోదు


**రామాపురం జులై 05, ప్రభాతవార్త**

మండలంలోని సరస్వతి పల్లి పంచాయతీ ఉడుము వారి పల్లికి చెందిన షేక్ అబ్దుల్ సలాం. అదే గ్రామానికి చెందిన అల్లా బకాష్ ఈ రెండు వర్గాల వారు బుధవారం ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా ఈ ఘటనలో 9 మంది పై కేసు నమోదు చేసినట్లు రామాపురం పోలీసులు తెలిపారు. వివరాలు లోకి వెళ్తే రామాపురం మండలం సరస్వతి పల్లి పంచాయతీ ఉడుము వారిపల్లికు చెందిన వీరు ఇరువురు సమీప బంధువులు కొంతకాలంగా స్థల వివాదమై గతంలో కూడా ఘర్షణ పడ్డారు. బుధవారం అల్లా ప్రకాష్ తాగి అబ్దుల్ సలాం కుటుంబ సభ్యులను దూషించడంతో వారికి కోపం రావడంతో రెండు వర్గాల వారు ఘర్షణ పడ్డారు. ఘర్షణలో అబ్దుల్ సలాంతో పాటు మస్తాన్. మహమ్మద్ గౌస్. దర్బార్‌లకు త్రీవ్ర గాయలు అయ్యాయి వీరిని చికిత్స నిమిత్తం రాయ చోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మరో వర్గానికి చెందిన అల్లా బకాష్ తోపాటు గాయపడిన వారు సర్దార్ భాష నౌ హిరా రియాజ్ చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు 108 లో తరలించారు. ఇక్కడ పరిస్థితి విషమిం చడంతో సర్దార్ భాష ఖాదర్బాషా ఖాదర్ హుస్సేన్ ఖాదర్ భాషలను కడప రిమ్స్ నుంచి తిరుపతికి తరలించినట్టు బాధితుల తెలి పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## మురుగు నీరు ఇళ్లలోకి

– ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**కడప వైద్యవిభాగం, జులై 5, ప్రభాతవార్త:**



6వ డివిజన్ కొండాయపల్లె ఎంపీఈ స్కూలు వద్ద గల సైడు కాల్వలో నీరు ఆగి మా ఇళ్లలోకి వచ్చి చేరుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కడప నగరపాలక కమిషనర్ స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వేడు కుంటున్నారు. స్కూలులో పని చేసిన వారు కాల్వ పూడ్చారని తద్వారా నీరు నిలిచి బయటకు వస్తోందని దయ ఉంచి యుద్ధ ప్రాతిపదికన పూడ్చిన కాల్వను తొల గించి నీరు వెళ్లేలా చూడాలని స్థానికుడు ఎం.చలపతిరావు కోరుతున్నాడు.

# రాబోయే రోజుల్లో తెదేపాదే అధికారం

### – అందరి కలయికతో పులివెందులలో తెదేపా గెలుపునకు కృషి చేయాలి

పులివెందుల, జూలై 5, ప్రభాతవార్త :

ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెదేపా ప్రభుత్వం రావడం ఖాయమని తెదేపా సీనియర్ నాయకుడు, మాజీమంత్రి యనమల రామక్రిష్ణుడు అన్నారు. పులివెందుల పట్టణంలో తెదేపా పులివెందుల నియోకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పార్నపల్లె రోడ్డులోని సాయికృప లేఔట్‌లో తెదేపా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెదేపా నాయకులు అందరు ముందుగా పార్టీ జెండాను ఎగురవేసి తెదేపా సృష్టికర్త నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీమంత్రి యనమల రామక్రిష్ణుడు మాట్లాడుతూ జగన్ నియంతృత్వ పాలనను రాష్ట్ర ప్రజలు భరించలేకపోతున్నారన్నారు. అరాచకాలకు పాల్పడుతున్న వ్యక్తుల మనుగడ చాలారోజులు సాగదన్నారు. ముఖ్యంగా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకే విశేష స్పందన వస్తోందని, జగన్ పాలన హిట్లర్ పాలనను తలపిస్తోందన్నారు. అప్పులు చేసి సంక్షేమ పథకాలు ఇస్తున్నారని, కానీ మన నాయకుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాన్ని మోపకుండా సంపదను సృష్టించి చెబుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందిస్తారని ఈ సందర్భంగా ఆయన ఉద్ఘాటించారు. ఉక్కు పరిశ్రమకు మూడుసార్లు శంకుస్థాపన చేశారని ఇంతవరకు ఒక పునాది వేసినట్లు కూడా అక్కడ కనిపించలేదన్నారు. ఈ విధంగా ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత పులివెందులో ఏదో చేస్తారని, ఎన్నో పరిశ్రమలు తీసుకువస్తారని, ఇక్కడ యువత ఎంతో ఆశలు పెట్టుకుందని కానీ దానికి భిన్నంగా ఆయన ఇక్కడ ఒక పరిశ్రమ కూడా ఏర్పాటు చేయకపోవడం ఆయనకు యువతపై ఎంత శ్రద్ధ ఉందో ఇక్కడి ప్రాంత వాసులు గుర్తించాలని పేర్కొన్నారు. ఏదైనా ఒక పరిశ్రమ ఇక్కడికి రావాలంటే ఆ పార్టీకి చెందిన వారికి పర్సెంటేజీలు ఇవ్వాలన్నారు. అందుకు ఇక్కడ ఏ పరిశ్రమ పెట్టాలన్నా కూడా పెట్టుబడిదారులు ముందుకు రాలేకపోతున్నారని ఆయన అన్నారు. కడప ఇల్లా ఎన్నో కష్టాల్లో ఉందని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే జిల్లాపై కూడా ప్రత్యేక దృష్టిసారిస్తామని తెలిపారు. ఇందులో ప్రత్యేకంగా పులివెందులను ఒకరికి దత్తతగా ఇవ్వడం జరుగుతుందని, ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని తెలిపారు. మతానికి భిన్నంగా పాలన ఉంటుందన్నారు. రాష్ట్రాన్ని నరకసీమగా మార్చారన్నారు. ఈ ముఖ్యమంత్రి పాలనను గాలికి వదిలి ఢిల్లీ చుట్టూ, కోర్టులు, సీబీఐ చుట్టూ తిరుగుతున్నారన్నారు. లింగారెడ్డి మాట్లాడుతూ సీఎం సొంత నియోకవర్గానికి రోడ్ల గతి లేదు కానీ రాష్ట్రం మొత్తంలో రోడ్లు వేస్తాడంట. రాష్ట్రంలో రైతులకు



బీమాలు లేవన్నారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఓర్పు, సహనంతో ముందుకు సాగి పులివెందులలో తెదేపా జెండా ఎగురవేద్దాం అన్నారు. వైకాపా వాళ్ల అసూయతో మనం సమావేశం నిర్వహించుకోవడానికి కల్యాణ మండపం బాడుగకు ఇవ్వకుండా చేశారన్నారు. ఇంత హీనంగా ప్రవర్తిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో తెదేపా అధికారంలోకి వచ్చాక మన తడాఖా చూపిద్దామన్నారు. పులివెందులలో నీళ్ల, మైక్రో ఇరిగేషన్‌కు సంబంధించి జగన్ అధికారంలోకి వచ్చాక ఎకరాకు కూడా నీళ్ల ఇచ్చే స్థితి లేదన్నారు. రైతుల పట్ల జగనన్తకు చిత్తశుద్ధి లేదని, జగన్ ముఖ్యమంత్రి అయితే ఇక్కడ నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయని ఆశించారన్నారు. రైతుల ఇన్సూరెన్సులో దుమ్ము కొట్టాడు, పాత పద్దతిలో ఇన్సూరెన్సు పెట్టాలని రైతులు కోరుకుంఉటన్నారని అన్నారు. తె దేపా ప్రభుత్వం వస్తూనే చంద్రబాబునాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి పాత పద్దతిలోనే మళ్లీ కొనసాగించేలా చేస్తామని తెలిపారు. అంతేకాకుండా సం క్షేమంలో కూడా కోతలు విధిస్తూ మోసం చేశారన్నారు. చంద్రబాబునాయుడు మొ త్తం దృష్టి పెట్టారు. పార్టీ ఆఫీస్‌కు కూడా బాబు పొలిటికల్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి పులివెందులలో పార్టీ ఆఫీసుకు సొంతంగా రూ.4.50కోట్లు ఇవ్వడం జరిగిం దని తెలిపారు. తెదేపా నాయకులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్య కారణం నీళ్ల లేక ఇ బ్బందులు పడుతున్నారని, తెదేపా ప్రభుత్వ హయాంలో మేము ప్రతి ఎకరాకు సాగునీరు అందించామని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని జగన్‌మో హన్‌రెడ్డి మోసం చేశారన్నారు. లోకేష్‌చేపట్టిన పాదయాత్రకు ఎంతో స్పందన వస్తుందని, ఈ ప్రాంత కార్యకర్తలకు మేము ఎప్పటికీ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్‌యాదవ్, పార్థసారధిరెడ్డి, జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, హిమకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, శివమోహన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జోగిరెడ్డి, జయభరత్‌రెడ్డి, భూమిరెడ్డి సాయితేజరెడ్డి,

## అంగరంగ వైభవంగా శ్రీసౌమ్యనాథస్వామి రథోత్సవం

నందలూరు, జులై 5 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా నందలూరులో వెలసిన శ్రీసౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పండితుల ఆధ్వర్యంలో పూజలు అనంతరం స్వామివారి రథోత్సవం భక్తుల గోవిందనామ స్మరణల మధ్య కోలాటాల అన్నమయ్య కీర్తనలతో రథోత్సవ కార్యక్రమం మాడవీధుల్లో వైభవంగా సాగింది. సాయంత్రం అశ్వవాహనంపై శ్రీసౌమ్యనాథస్వామివారు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేడా విజయ భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బి.శివశంకర్‌రెడ్డి, సినీనటులు వేణుగోపాల్, మాజీ ఛైర్మన్ సౌమిత్రి, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

దువ్వూరు, జులై 5, ప్రభాతవార్త:




గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని దీనిని ప్రజలు వినియోగించుకోవాలని మండల తహసీల్దార్ రమాకుమారి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చల్లబసాయిపల్లె గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లను గ్రామ సచివాలయం వద్దకే వచ్చి ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. వివిధ సంక్షేమ పథకాల కోసం ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నామని అలాగే జనన, మరణ సర్టిఫికెట్లు కూడా అందుబాటులో ఉంచి అందజేస్తున్నామన్నారు. భూ సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని వాటిని పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ జాన్సన్, సర్పంచ్ చంద్రకళావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులు మళ్లీ పాఠశాలకు

రాయచోటి టౌన్, జులై 05ప్రభాతవార్త:



రాయచోటి పట్టణం నంది డైట్ ఉన్నత పాఠశాలలో గత జూన్ మాసంలో ఫెయిల్ అయిన విద్యార్థులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మరళ పదవ తరగతి చదవడానికి పాఠశాలల్లో చేర్చుకుంటున్నట్లు పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ రెడ్డి తెలియజేశారు. పాఠశాలలో జూన్ నెలలో తిరిగి ప్రభుత్వం నిర్వహించిన పరీక్షల్లో ఫెయిల్ అయిన 15 మంది విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల సిబ్బంది ఫోన్లు చేసి పాఠశాలలకు రావాల్సిందిగా కోరామని తెలిపారు. ఈ ప్రయత్నంలో భాగంగా తొలిరోజు 6 మంది విద్యార్థులు, పాఠశాలలో తిరిగి పదవ తరగతిలో చేరడమైనది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రాజు మాట్లాడుతూ తిరిగి పాఠశాలల్లో చేరిన ఈ విద్యార్థులకు కూడా అందరి విద్యార్థుల్లాలా తిరిగి జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ప్రవేశం కల్పించి విద్యా కానుక కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం గత సంవత్సరం విద్యలో వెనుకబడిన విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన ఒక ప్రత్యేక వరంగా భావించి ఈ సంవత్సరమైనా కష్టపడి చదవాలని ఉపాధ్యాయులు కోరారు.

## సర్టిఫికెట్లు పంపిణీ



పుల్లంపేట, జులై 5 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం జాగువారిపల్లె సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు నేరుగా ఉచితంగా సర్టిఫికెట్లను తహశిల్దారు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 14 వేల గ్రామ సచివాలయ క్యాంపులలో 11 రకాల సర్టిఫికెట్లను అర్హులైన లబ్దిదారులుకు నేరుగా వేగంగా ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం దృఢనిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వైసిపి నాయకులు విజయ్ కుమార్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ త్యాగరాజు, తహశిల్దారు నరసింహకుమార్, ఎంపిడిఇఒ రఘు, సెక్రటరి పెంచలయ్య, వివిధ శాఖల అధికారులు, లబ్దిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ కళాశాల, బాలిక వసతి గృహాన్ని తనిఖీ చేసి సీనియర్ సివిల్ జడ్జీ కవిత

కడప లీగల్, జులై 5, ప్రభాతవార్త:

కడప నగరం కోఆపరేటివ్ కాలనీలో ఉన్న ప్రభుత్వ కళాశాల, బాలికల వసతి గృహాన్ని బుధవారం కడప న్యాయ సేవాధికార సంస్థ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ, ఫుల్ అడిషనల్ ఛార్జ్ సెక్రటరీ ఎస్.కవిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పిల్లలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట గదులను, వసతి గదులను పరిశీలించారు. పిల్లలు విద్యా, ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. సెల్‌ఫోన్ల వలన కలిగే నష్టాలను తెలిపారు. విద్యార్థులకు సూచనలు ఇవ్వడంతో పాటు ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కోడూరులో ఇంటింటికి జగనన్న పథకం

### ఉపసర్పంచ్ తోట శివసాయి

రైల్వేకోడూరు రూరల్, జులై 5 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని 5వ వార్డులో ఉపసర్పంచ్ తోట శివసాయి, గ్రామ సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జగనన్న పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఉపసర్పంచ్ తోట శివసాయి అన్నా రు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసు లు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో జగనన్న సం క్షేమ పథకాలపై గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. పట్టణంలో దాదాపు అన్నివార్డుల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అందని పథకాలను అందించేవిధంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రమేష్, నాగేంద్ర, వాటర్‌ప్లాంట్ రాజా, మహ్మద్‌తో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజలకు వరం జగనన్న సురక్ష

కడప టౌన్, జులై 05ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ప్రజల పాలిట వరం లాంటిదని రాయచోటి మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా అన్నారు. రాయచోటి పట్టణం అలేమాబాద్ వీధిలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశానికి మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఫయాజ్‌బాషా మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశించి ప్రజలకు ఉపయోగపడే ధృవీకరణ పత్రాలు, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు గురించి ఆధార్‌కార్డు అప్డేషన్, ఇతర సచివాలయాల సేలు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎవరు ఎక్కడా తిరగకుండా ప్రజల దగ్గరికి వాలంటీర్స్, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది మీ వద్దకే వచ్చి మీకు కావాల్సిన సేవలు అందించే మహోన్నత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జగనన్న సురక్ష కార్యక్రమం నందు మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీ వ్యవస్త అక్కడే ఉండి మీకు కావాల్సిన ప్రతి ఒక్క సేవను అందించడానికి సిద్ధంగా ఉంటారన్నారు. వైస్ ఛైర్మెన్ ఫయాజుర్ రెహమాన్ మాట్లాడుతూ సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరింత చేరువ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున, డిఈ సుధాకర్ నాయక్, టిపివో లక్ష్మీ, ఎఈ కృష్ణారెడ్డి, మేనేజర్ రాధ, సచివాలయ సిబ్బంది, కౌన్సిలర్లు చాన్, గౌస్ ఖాన్, వైఎస్సార్ సిపి నాయకులు షబ్బీర్, వెంకట్రామిరెడ్డి, నిస్సార్ అహ్మద్, వాలంటీర్స్, అధిక సంఖ్యలో ప్రజలు

## అక్రమ ఇసుక నిల్వలు గుర్తింపు

కొండాపురం, జూలై 5, ప్రభాతవార్త :

ముద్దనూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలోని కొండాపురం మండలంలోని సంకేపల్లె, చామలూరు గ్రామ పరిసరాల్లో బుధవారం 220టన్నుల అక్రమ ఇసుక నిల్వలను గుర్తించి సీజ్ చేసినట్లు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టరు ఎల్.చెన్నారెడ్డి తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం కొండాపురం తహసీల్దారుకు అప్పగించినట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వ, అమ్మకం జరుగుతూ ఉంటే తమకు సమాచారం అందించాలని తెలిపారు.

## మెళుకువలతో మామిడి సాగులో అధిక దిగుబడులు

### మామిడి సస్యరక్షణ చర్యల కార్యక్రమంలో ఉద్యాన అధికారిని ఆసియా

చిట్వేలి, జులై 5 ప్రభాతవార్త



రైతన్నలు మామిడి సాగులో సకాలంలో మెళుకువలు పాటించడంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల ఉద్యానశాఖ అధికారిని ఆసియా పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండల పరిధిలోని చెర్లోపల్లె పంచాయతిలో మామిడికాయల కోతల తర్వాత మామిడి సాగులో చేపట్టాల్సిన సస్య సంరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తాను మాట్లాడుతూ జూన్ నుంచి అక్టోబరు నెల వరకు రైతులు పాటించే సమగ్ర పద్ధతులపైనే దిగుబడిలో ఆధారపడి ఉంటాయన్నారు. అంతర కృషిలో భాగంగా జీలుగ, పిల్లి పెసర లాంటి అంతర పంటలు సాగుచేసి లోతుగా దుక్కులు దున్ని భూమిని ఎండగట్టాలన్నారు. తెగుళ్లతోను, అడ్డదిడ్డంగా ఉన్న కొమ్మలను కత్తిరించి గాలి, సూర్యరశ్మి ప్రసరించే విధంగా కొమ్మల కత్తిరింపులు చేపట్టాలన్నారు. నత్రజని, బాస్వరం, పొటాషియంతో కూడిన ఎరువులను పశువుల ఎరువులతో కలిపి చెట్ల మొదళ్లలో వేయాలని, పారుదల లేక డ్రిప్ ద్వారా తగినంత నీటితడులను అందించాలని తద్వారా ఫిబ్రవరి మాసం కల్లా కొత్త చిగుర్లు, పూతలు రావడం మొదలవుతాయని తెలిపారు. అధికారుల సూచన మేరకు తదుపరి పిచికారి మందులను చేపట్టాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతి సర్పంచ్ ఈశ్వరయ్య, గ్రామ వ్యవసాయాధికారి శ్రీరాం, రైతులు, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## బద్వేల్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్‌గా ఉట్టి శ్రీనివాసులు

పోరుమామిళ్ళ రూరల్, జులై 05ప్రభాతవార్త:



బద్వేల్ నియోజకవర్గం అసెంబ్లీ బీజేపీ కన్వీనర్‌గా ఉట్టి శ్రీనివాసులులను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో చేసినటువంటి అనేకమైన రాజకీయ పోరాటాలు, హిందూ ధార్మిక కార్యక్రమాలు, రైతు సమస్యల పట్ల చేసినటువంటి పోరాటాలు, మొదలు వాటిని దృష్టిలో ఉంచుకొని బద్వేల్ నియోజకవర్గానికి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్‌గా నన్ను నియమించినందుకు రాష్ట్ర బీజేపీ సంఘటన మాత్యులు మధుకర్‌కి, కడప జిల్లా అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డికి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివ నారాయణకి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.తనకు ఇచ్చినటువంటి బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించి భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి త్రికరణ శుద్ధిగా పనిచేస్తానన్నారు. ఈ యొక్క నియమకాన్ని పురస్కరించుకొని శ్రీనివాసులు స్వగ్రామమైనటువంటి ఇందిరానగర్ గ్రామంలో యువకులు, గ్రామస్తులు రాత్రి సమయంలో బాణాసంచా పేల్చి, కేకులు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు

## టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణను కలిసిన జగన్‌రాజు

రాజంపేట అర్బన్, జులై 5 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పర్యటనకు వచ్చిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడును రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు బుధవారం కలిశారు. అన్నా క్యాంటిన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసిన తర్వాత యనమలతో జగన్‌రాజు మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను వివరించారు.

### రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయం సాధించడం ఖాయమని, అంతవరకు పార్టీ నాయకులు ప్రధానంగా యువత సైనికుల్లా పనిచేయాలని జగ న్మోహన్‌రాజు పేర్కొన్నారు. సిద్దవటం మండలం జంగాలపల్లెకు చెందిన సర్పంచ్ నాగదాసరి శ్రీనివాసులు, పాలెం ఓబయ్య, రమేష్, నాగసుబ్బయ్య, సుధీర్, చిన్నరెడ్డయ్య, విశ్వనాథ్, ఈశ్వర్‌లు రాజంపేటలోని జగన్ మోహన్‌రాజు కార్యాలయంలో కలిశారు. చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మేనిఫెస్టోని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటామని జగన్‌రాజు హామీ ఇచ్చారు.

## విద్యా సంస్థల బంద్‌ను అడ్డుకున్న పోలీసులు


రాజంపేట అర్బన్, జులై 5 ప్రభాతవార్త



పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ఎబివిపి ఇచ్చిన బంద్ పిలుపుకు పోలీసులు అడ్డు తగిలారు. ఎబివిపి నేతలు బంద్‌లో భాగంగా విద్యా సంస్థలను మూసివేసేందుకు ప్రయత్నిస్తుండగా ఎస్ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డి అడ్డుకున్నారు. స్వచ్ఛందంగా విద్యార్థులు బంద్‌లో పాల్గొంటే అభ్యంతరం లేదని, విద్యా సంస్థలను మూసివేయించడం సరికాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బంద్‌లో పాల్గొన్న ఎబివిపి నేత అంజాద్‌ను విద్యా సంస్థల లోపలికి వెళ్లకుండా చేశారు. పోలీసుల తీరుపట్ల అంజాద్ అభ్యంతరం వ్యక్తం చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు అడ్డు తగలడం సరికాదన్నారు.కార్యక్రమంలో ఎబివిపి నగర కార్యదర్శి షాహిద్, శ్వేత, సు ప్రియ, రాకేష్, శివమణి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులకు పరిహారం పంపిణీ వేగవంతం చేయలి

### – జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



రాయచోటి, జులై 5 ప్రభాతవార్త

జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి నిర్వాసితులకు రూ.79.75 కోట్ల భూ పరిహారం పంపిణీ వేగంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆర్డీఓలు, తాసిల్దార్లను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారులకు సంబంధించి నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, పెండింగ్ భూసేకరణ అంశాలపై సంబంధిత ఆర్డీఓలు, తాసిల్దార్లు, ఎన్ హెచ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ... ఎన్హెచ్ 716 కడప నుండి రేణిగుంట జాతీయ రహదారికి సంబంధించి మొత్తం భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని, భూసేకరణ పరిహారం మొత్తం రూ.98 కోట్లు చెల్లింపు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు రూ.73 కోట్లు చెల్లించారని ఇంకనూ రూ.25 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. ఎన్హెచ్ 440 రాయచోటి-వేంపల్లి కి సంబంధించి రూ.33 కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.20 కోట్లు చెల్లించడం జరిగిందని, ఇంకను రూ. 13 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. అలాగే ఎన్హెచ్ 71 మదనపల్లి నుండి పీలేరు కు సంబంధించి ఇంకనూ రూ.20 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. అదేవిధంగా ఎన్హెచ్ 42 మదనపల్లి నుండి మొలకలచెరువుకు సంబంధించి 12 హెక్టార్ల భూసేకరణ పెండింగ్లో ఉందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించి కూడా ఇంకనూ రూ.20 కోట్లు పరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించి లెవెల్ క్రాసింగ్ 119 లో భూ సేకరణ పూర్తి చేశారని, ఇందులో ఇంకను రూ.1.75 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. లెవెల్ క్రాసింగ్ 120లో ఇంకను 0.24 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉందని త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని రాయచోటి ఆర్డీఓను ఆదేశించారు. లెవెల్ క్రాసింగ్ 95 కు సంబంధించి సిటిఎం గ్రామంలో భూసేకరణ త్వరితగతిని పూర్తి చేయాలని మదనపల్లి ఆర్డీవోను ఆదేశించారు. జిల్లా మొత్తంగా జాతీయ రహదారుల అంశానికి సంబంధించి పరిహారం చెల్లింపులలో 65 శాతం మేర ప్రగతి సాధించారని, వచ్చే వారంలోగా 80 శాతం ప్రగతిని తప్పనిసరిగా సాధించాలని ఆదేశించారు.ఇంకను పెండింగ్ ఉన్న భూసేకరణను త్వరితగతిని పూర్తి చేయాలని తాసిల్దార్లను ఆదేశించారు. అనంతరం ప్రాజెక్టు వారీగా సాధించిన ప్రగతి, పరిహారం చెల్లింపు, కోర్టు కేసులు, పెండింగ్ ఫైల్స్ తదితర అంశాలను సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈసమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి ఆర్డీఓలు రంగస్వామి, మురళి, ఎన్ హెచ్ అధికారులు, తాసిల్దార్లు, డీటీలు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న రాష్ట్రంలో మనముండడం అదృష్టం

### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



వీరబల్లి జులై 05, ప్రభాతవార్త

జగనన్న పరిపాలన చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనం ఉండడం మన అదృష్టమని రాజంపేట శాసనసభ్యులు మేడ వెంకట మల్లికార్జున రెడ్డి అన్నారు. బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుర్రప్ప గారి పల్లి, మట్లి గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలు తమ 11 రకాల సమస్య లను తీర్చుకోవచ్చునన్నారు. ఈ పథకంతో ప్రజలు ఉచితంగా సమస్యలు తీర్చుకోవచ్చనన్నారు. భారతదేశంలో మరే రాష్ట్రంలో లేని సంక్షేమ పథకముల ద్వారా ప్రజలకు సేవ చేయడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు తమ సమస్యలను తీర్చుకోవాలంటే సంబంధిత కార్యా లయాల చుట్టూ వారాల, నెలల తరబడి తిరిగేవారన్నారు. కానీ నేడు సచి వాలయ వ్యవస్థ పేరుతో ప్రజల గుమ్మం వద్దకే తమ సమస్యలు తీరుస్తామం టూ వాలంటీర్ల వస్తున్నారన్నారు. అనంతరం వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం అయన మట్లి సచివాలయంలో సర్పంచ్ నాగార్జున చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథ్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, వైసీపీ మండల కన్వీనర్ ఉమా మహేశ్వర్ రాజు, వైసీపీ యువ నాయకుడు గాలివీటి. వీరనాగి రెడ్డి, వి ఆర్ విద్యా సంస్థల అధినేత వీఆర్ వెంకట్రామి రెడ్డి, సర్పంచ్‌లు, విజయలక్ష్మి, నేతి ఆంజనేయులు, గోపినాద్ రెడ్డి మాట్లి సొసైటీ అధ్యక్షుడు రామంజుల రెడ్డి, వైసీపీ బీసీ విభాగం అధ్యక్షుడు మోడం నాగభూషణం, ఎంపీడీవో మల్లేశ్వరి, తాసిల్దార్ తులసమ్మ, వైసీపీ నాయకులు శ్రీరాములు రెడ్డి, సుబ్బరామ రాజు, మనిరాజు, సచివాలయ సిబ్బంది మండలంలోని వైసీపీ నాయకులు, పాల్గొన్నారు

## 10న వేంపల్లెలో జాబ్‌మేళా

వేంపల్లె, జూలై 5, ప్రభాతవార్త :

వేంపల్లెలోని కందుల ఓబుళరెడ్డి ఛారిటీస్ ఐటీఐలో ఈనెల 10న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపల్ ప్రసాదరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ, డిప్లొమా చదివిన విద్యార్థులు జాబ్‌మేళాలో పాల్గొనాలన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని, ఇండియా జపాన్ లైటింగ్, సూపర్ ఆటోపోర్టు లాంటి పెద్ద కంపెనీలు జాబ్‌మేళాలకు రానున్నాయన్నారు.











